ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phones: Editorial—74065
Office—Three Lines—78125
Reg. H. 309.
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం ౫ ౬

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి
బ్యాజువల్ 249 సెం.మీ. వరకు సెం.మీ. 1కి 3-00
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు „ 2-00
కంపెనీ టెండర్లు, కోర్టువాటీసులు, „ 4-00
కంపనీ ఆడ్యుషోపన్యాసాలు (సర్ ఛార్జీ అదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి
111973

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	3-75	4-35	4-90
మూడు నెలలకు	11-00	13-00	14-50
అర్ధ సంవత్సరానికి	21-50	25-50	28-50
సంవత్సరానికి	42-00	50-00	56-00

వివరాలకు: సర్క్యులేషన్ మేనేజర్,
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్, (ఆం.ప్ర.)

సంపుటి 8 : సంచిక 247 ✻ సికిందరాబాద్ 15—6—1968 శనివారం ✻ 6 పేజీలు: 12 పైసలు

నాలుగవ ప్రణాళికకు అవసరమైన వనరుల కై అంచనాల సేకరణ

వచ్చే ఐదేళ్ళ ఆయ వ్యయాల స్థితిని తెలియ పరచాలని రాష్ట్రాలకు ప్లానింగ్ కమిషన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 14 (పి. టి. ఐ)

నాలుగవ ప్రణాళిక అమలుకు 1969-74 సంవత్సరాలమధ్య కాలంలో దేశంలో లభ్యమయ్యే ఆర్థికవనరుల గురించి అంచనాలను తయారుచేసే ఉద్దేశంతో తమతమరాష్ట్రాలలో ఆ ఐదు సంవత్సరాలలో రెవిన్యూ శాఖాక్రింద, పెట్టుబడి శాఖాక్రింద ఆదాయం, ప్రణాళికేతర వ్యయానికి సంబంధించి వివరణాత్మకమైన అంచనాలను నెలాఖరులోగా తెలియచేయాలని ప్రణాళికాసంఘం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

వచ్చే ఏప్రిల్ నుండి ఐదు సంవత్సరాలకు సంబంధించిన అంచనాలతోపాటు వర్తమాన ఆర్థిక సంవత్సరం అంచనాలను, గత కొన్ని సంవత్సరాల గణాంకవివరాలను కూడా పంపవలసినదిగా ప్రణాళికా సంఘం విజ్ఞప్తి చేసినది.

నాలుగవప్రణాళికాభ్యాన్ని గురించిన ప్రకటనలో పేర్కొన్నట్టు, జాతీయ ఆర్థికరంగంలో ప్రతి సంవత్సరం ఐదు లేదా ఆరు శాతం అభివృద్ధి సాధించడం కోసం కేంద్రప్రభుత్వము, రాష్ట్రప్రభుత్వాలు గణనీయంగా అదనపు వనరుల సమీకరణకు కృషిచేయడం అత్యావశ్యకమని రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రాసిన లేఖలో ప్రణాళికా సంఘం నొక్కి చెప్పినది.

వనరుల అభివృద్ధికి మార్గాలు

అదనపు వనరుల సమీకరణకు అనుసరించతగిన వివిధ మార్గాలను ఆ లేఖలో సూచించారు. కొత్తపన్నులు విధించడం, ప్రభుత్వరంగం సంస్థల నిర్వహణను మెరుగుపరచడంద్వారా మిగులు నిల్వలను అభివృద్ధిపరచడం చిన్న మొత్తాల పొదుపుఉద్యమాన్ని మరింతమరుకగా నిర్వహించడం. అదనపురుణాల సేకరణ మొదలైన పద్ధతులను పరిశీలించాలని ఆ లేఖలో కోరారు.

వ్యవసాయరంగంలో ముఖ్యంగా భారీభూస్వాములవద్ద ఉండేమిగులులో కొంతభాగాన్ని వ్యవసాయరంగంలో పెట్టుబడికి మళ్లించడమనే సమస్య, పరిసర రాష్ట్రాలలో పన్నుల రేట్ల మధ్య సమన్వయం సాధించడం ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కల్పించినందుకు వసూలుచేసే పన్నులు, సుంకాలగురించి పరిశీలన జరిపిన కమిటీ సిఫార్సులను కచ్చితంగా అమలు పరచడం అనే విషయాలపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రణాళికా సంఘం రాష్ట్రాలను కోరింది.

గ్రామీణ ప్రాంతాలలో పొదుపు ఉద్యమాన్ని తీవ్రతరం చేయడంలోపం ప్రభుత్వ అధ్వర్యంలో లాటరీలు నిర్వహించడం, డెపాజిట్లు, రుణాలు సేకరించడం వంటి పద్ధతులను రేవట్టే విషయం యోచించాలని ఆ లేఖలో సూచించారు.

నాలుగవ ప్రణాళికకు అదనపు వనరులను ఏ పద్ధతులలో సమీకరించవచ్చునో వివరంగా సూచనలు చేయాలని కూడా రాష్ట్రాలను కోరారు.

రాష్ట్ర ప్రభుత్వాలు తమ సమాధానాలను ఈ నెలాఖరులోగా అందచేయాలని ప్రణాళికా సంఘం విజ్ఞప్తి చేసినది. సమాధానాన్ని సత్వరంగా పంపడానికి రాష్ట్రాలకు వీలుగా ఉండేటట్టు, స్థూలంగా బడ్జెట్ కేటాయింపులు ప్రాతిపదికగా కలిగిన ఒక నమూనా పత్రాన్ని ప్రణాళికా సంఘం తయారుచేసి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు పంపినది.

కాకర్లపారిపల్లె ఊరుపూర్తిగా దహనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 14

కడపజిల్లాలోని కాకర్లపారిపల్లెలో మే నెలవారంబాడు అగ్నిప్రమాదంవల్ల ఊరంతా ఊరిలోఉన్న గుడిసెలు మొత్తం 289 కాలి బూడిదైపోయి, నష్టం సుమారు రెండు లక్షలరూపాయలు ఉంటుందని అంచనా.

పొయ్యిలో నుండి లేచినచిన్నపురవ్వలు ఈ ప్రమాదానికి కారణమని, మంటలు తుట్టుప్రక్కల ఇళ్ళకు వ్యాపించి క్రమంగా ఊరంతా దగ్ధమైనదని ఇళ్ళకు చేరు అధికారికంగా అందిన సమాచారం తెలుపుతున్నది.

మోటార్లు ఈ ఊరికిపోవడం పాధ్యం కాలేదని, ప్రమాదంలో పశువులుకూడా మరణించాయని ఈ సమాచారం తెలుపుతున్నది.

రాంచీలో విద్యార్థులపై బాష్పవాయుప్రయోగం

రాంచీ, జూన్ 14 (యుఎన్ ఐ)

రాంచీ కాలేజీలో ప్రీ యూనివర్సిటీ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులను నిరోధించడానికి యత్నించిన విద్యార్థులపై పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

పరీక్షను వాయిదావేయాలని విద్యార్థులలో ఒకవర్గం కోరినది. కాని అధికారులు ఆ కోరికను తిరస్కరించారు పోలీసులు గుంపు చెదరగొట్టడానికి యత్నించగా వారు రాళ్ళురువ్వారు.

ఇప్పుడు నగరంలో 30వ తేదీవరకు నిషేధాజ్ఞలు అమలుపరచారు.

రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ తన హంగేరీ పర్యటన సమయంలో యుద్ధవీరుల సమాధిపై పుష్పగుచ్ఛాన్ని ఉంచినప్పటి దృశ్యం.

శాసనమండలికి ఐదుగురు కాంగ్రెస్ వాదుల గెలుపు

స్థానిక సంస్థల నియోజకవర్గాల నుండి జరిగిన ఎన్నికల ఫలితాల ప్రకటన

హైదరాబాద్, జూన్ 14

స్థానిక సంస్థల నియోజక వర్గాల నుండి నిన్న శాసన మండలికి జరిగిన ఎన్నికలలో నల్లగొండనుండి శ్రీ గుండా రామిరెడ్డి నిజామాబాద్ నుండి శ్రీ పి. లింబారెడ్డి, కరీంనగర్ నుండి శ్రీ ఎమ్. చెన్నకేశవరెడ్డి, వరంగల్ నుండి శ్రీమతి కనకరత్నమ్మ ఎన్నికైనారు.

శ్రీకాకుళం నుండి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి వాయుడు శ్రీ పీరుకట్ల వెంకట అప్పల నాయుడు, ఎన్నికైనారు

విశాఖపట్టణంనుండి రెండు స్థానాలు అదిలాబాద్ నుండి ఒక స్థానం ఖాలీగా వోట్ల లెక్కింపు రేపు జరుగుతుంది.

ఎన్నికైన ఆరుగురిలోనూ ఐదుగురు కాంగ్రెస్ అభ్యర్థులు.

ఎన్నికైనవారిలో గుండా రామిరెడ్డి మట్టుకు కమ్యూనిస్టులు బలపరచిన ఇండిపెండెంట్ అభ్యర్థి. ఇంతవరకు కాంగ్రెస్ ఎమ్ ఎల్. సి. గా ఉన్న శ్రీ శంకరరావును ఆయన ఓడించారు. గెలిచినవారిలో శ్రీమతి కనకరత్నమ్మ శ్రీ కేశవరెడ్డి మట్టుకు ఇంతకుముందు కూడా శాసనమండలి సభ్యులు.

శ్రీ కృష్ణమూర్తి వాయుడుమట్టుకు గతంలో అసెంబ్లీ సభ్యుడు.

బెంగాల్ ఎన్నికలు వాయిదా వేయాలనే సూచనకు ప్రాతికూల్యం

నిజలింగప్ప ప్రకటనపై భూపేష్‌గుప్తా విమర్శ

న్యూఢిల్లీ, జూన్ 14 (యుఎన్ ఐ)

పశ్చిమ బెంగాల్ లో మధ్యంతర ఎన్నికలను వీలైనంతవరకు వాయిదా వేయాలని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప సూచించడం "అసమంజస"మని ఆ పదవిలో ఉన్న వ్యక్తి చేయవలసిన సూచన కాదని కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెసు శ్రీ భూపేష్ గుప్తా పేర్కొన్నారు. ఎన్నికలను వాయిదావేయాలని సూచిస్తూ శ్రీ నిజలింగప్ప ప్రకటన చేశారంటూ పత్రికలలో వచ్చిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ శ్రీ గుప్తా ఈ విధంగా అన్నారు.

ఎన్నికలలో మన బలం పెంచుకోవడానికై యీ వ్యవధిని ఉపయోగించుకోవాలని యత్నిస్తున్నారని వార్తాసంపై వెనుకకు పోయారని బెంగాల్ వాయకులను ఆయన విమర్శించారు.

రాజకీయపార్టీలన్నీ ఎన్నికల కమిషనరేను కలుసుకొన్నప్పుడు నవంబర్ లో ఎన్నికలు జరగాలనే ఏకగ్రీవతీర్మానం సూచనకు కాంగ్రెస్ కూడా అంగీకరించినదని, నవంబర్ లో ఎన్నికలను నిర్వహించడంలో ఇబ్బంది ఏదీ ఉండదనికూడా ఎన్నికల కమిషనర్ అప్పుడు చెప్పారని శ్రీ భూపేష్‌గుప్తా అన్నారు.

ఎన్నికలు వాయిదా వేయాలని ఎన్నికల కమిషన్‌పై వత్తిడితీసుకువస్తే సహించబోమని ఆయన అన్నారు.

నాగపూర్ పట్టణంలో మరి ముగురికి కత్తిపోట్లు

మృతుల సంఖ్య 29కి పెరుగుదల

నాగపూర్, జూన్ 14 (పి. టి. ఐ)

నాగపూర్ పట్టణంలోని పాంచ్‌పావులి ప్రాంతంలో నేడు ముగ్గురు కత్తిపోట్లకు గురి అయినారు. ఒకవ్యక్తి మరణించాడు. ఇద్దరిని ఆస్పత్రిలో చేర్చారు.

ఈరోజు ఉదయం ఒక వాడలో కొన్ని ఇళ్ళకు తగులు పెట్టడం జరిగినది ఆ తరువాత మరెక్కడా ఎటువంటి అల్లర్లు జరగలేదు.

మహారాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ ఎస్. ఎక్ వాన్‌ఖడే విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో పరిస్థితి ప్రశాంతంగా ఉన్నదని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో, బట్టలమిల్లులలో హాజరీ నేడు మామూలుస్థాయికి వచ్చినది నిన్న 70 శాతం మంది మాత్రమే పనిలోకిరాగా ఈరోజు 85 శాతం మంది పనికి హాజరైనారు.

నేడు కత్తిపోట్లకు గురై మరణించిన వ్యక్తితో సహా గత సోమవారం నుండి నాగపూర్ లో జరుగుతున్న అల్లర్లలో మరణించిన వారి సంఖ్య 29 అయినది. పోలీసులు ఇంతవరకు 892 మందిని అరెస్టు చేసారు

కొన్ని వాడలలో ఉద్రిక్తత

ఆర్థికమంత్రి అదిలాబాద్ పట్టణంలో పరిస్థితి ప్రశాంతంగా ఉన్నదని అంటున్నప్పటికీ నేడు కత్తిపోట్ల సంఘటనలు గృహదహనం సంఘటనలు జరిగిన వాడలలో వాతావరణం ఉద్రిక్తంగా ఉన్నది

ఇతడు హైదరాబాదు వెళ్ళే రైళ్ళన్నిటికీ పోలీసు రక్షణ కల్పిస్తున్నారు బస్సులుకొన్ని మార్గాలలో మాత్రమే నడుస్తున్నాయి. నాగపూర్ నుండి ఇతరప్రాంతాలకు వెళ్ళే బస్సులన్నిటినీ కార్పొరేషన్ వారు రెండు రోజుల క్రితమే రద్దుచేశారు.

ఈ రోజు తెల్లవారుజామున 5 గంటల వరకు అమలులో ఉన్న కర్ఫ్యూను పొడిగించలేదు.

పట్టణంలో నిషేధాజ్ఞలు మాత్రం కచ్చితంగా అమలుపరుస్తున్నారు.

నేడే జాకిర్ హుసేన్ స్వదేశ ప్రయాణం

బెల్గ్రేడ్ (యుగోస్లావియా) జూన్ 14

రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ టూరిస్టు కేంద్రమైన ఈ నగరానికి నేడు చేరుకున్నారు. 25 వేల జనాభాగల ఈ నగరాన్ని సందర్శించిన తర్వాత రేపు సాయంత్రం ఆయన ఇండియాకు బయల్దేరుతారు.

ఇక్కడికి రాగానే రాష్ట్రపతికి యుగోస్లావియా పౌరాదళం సైనిక వందనం సమర్పించింది.

బస్సుక్రిందపడి బాలుని మరణం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 14

మగన్‌సింగ్ అనే 11సంవత్సరాల పిల్లవాడు సైకిల్ కేరియర్ మీద కూర్చొని వెడుతుండగా ఆ మెరాన్ బజార్ వద్ద ఆర్. టి. సి. చక్రాల క్రిందపడిపోయి వెంటనే మరణించాడు.

వరంగల్‌లో 32 వేల నగదు చోరీ

వరంగల్, జూన్ 14 (పిటిఐ)

చేతిసంచిలో పెట్టుకున్న సుమారు 32 వేల రూపాయలు నిన్న ఇక్కడ ఆర్. టి. సి. బస్సులో పోయినట్టు పోలీసులకు ఫిర్యాదు వచ్చినది

బస్సులోపల పామాన్లు పెట్టుకునే (సీట్లపైన ఉండే) బల్లపై 32 వేల నగదుపెట్టిన సంచీ పెట్టానని, బస్సు కదలక ముందే సంచీ పోయిందని శ్రీ సి. జానామోదర రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేసారు.

అనంతరం ఊరుబయట పోలీసులకు ఉత్తరం సంచీ దొరికినది. కేసు దర్యాప్తు జరుగుతున్నది.

అనంతపురంలో షెడ్యూలు కులాల మహాసభలు

అనంతపురం, జూన్ 14 (పిటిఐ)

ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు కులాల మహాసభ యీ నెల చివరి వారంలో ఇక్కడ జరుగుతుంది.

శ్రీయుతులు జగజీవన్ రామ్ బి. ఎస్ మూర్తి అరిగె రామస్వామి నీలం సంజీవ రెడ్డి ఎస్ నిజలింగప్ప, దేవజీవయ్య ప్రభృతులు మహాసభలో పాల్గొంటారని ఆహ్వాన సంఘాధ్యక్షులు నేడు విలేకరులతో చెప్పారు.

'ఉద్యోగులకు మంత్రులకు జోహుకుం అనరాదు'

తెలంగాణా ఎన్.జి.వోల వార్షిక మహాసభలో ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ఉద్బోధ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 14

ఉద్యోగులకు సంబంధించిన వ్యవహారాలలో మంత్రులు జోక్యం కలిగించుకోరాదన్నది నన విధానమని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ చెప్పారు.

ఇటువంటి జోక్యానికి అవకాశమిస్తే అది "రాజకీయ రంగు"గా మారి పరిపాలనా యంత్రాంగానికి నష్టంగా పరిణమిస్తుందని ఆయన అన్నారు.

"నేడు పదవిలోనికి వచ్చి రేపు దిగిపోయే మంత్రుల ఇష్టాయిష్టాలపై మీరు (ఉద్యోగులు) ఆధారపడరాదు" అని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

గాంధీభవనంలో నేటిరాత్రి తెలంగాణా ఎన్. జి. వో. ల సంఘం వార్షిక మహాసభకు ప్రారంభోత్సవంచేస్తూ, విషయాలు తన దృష్టికి తీసుకొని వచ్చినప్పుడల్లా తాను ఈమాటాన్ని పాటిస్తున్నానని, వాటిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపిస్తున్నానని ముఖ్యమంత్రి చెప్పారు.

పెక్కు మంత్రులపెట్టు

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

"ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మీకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అంటే పెక్కు మంత్రుల పెట్టు. మీ అవసరాలు ఆయనే చూస్తారు. మీ మంచి చెడ్డలు చూస్తూ, ప్రభుత్వం నుండి మీ అవసరాలు ఎప్పుడు తీర్చుకోవాలో ఆయనే చెబుతారు. ప్రభుత్వానికి నచ్చచెప్పి మీకు పూర్తిగా న్యాయం కలిగేలా చూడడానికి శ్రీ ఎమ్. టి రాజు కాయకష్టులు కృషిచేస్తూండడం హర్షదాయకం" అని ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రజలే యజమానులు

"ప్రజాసేవయే లక్ష్యం" అనే ఆదర్శాన్ని సర్వదా గుర్తుపెట్టుకోవాలని ఆయన ఉద్యోగులకు చెప్పారు.

"ప్రజలే మీకూ, మాకూ యజమానులు. మనందరి వ్యవహారాలపై తీర్పుచెప్పేది వారే. ప్రజలు మనలను గమనించడం లేదని రేపుపాటు సమయంలో కూడా అనుకోవద్దు. వారు వేయికళ్ళతో మనలను గమనిస్తున్నారు." అని ఆయన చెప్పారు.

ఉద్యోగులంతా ఐక్యంగా, కలిసికట్టుగా పనిచేస్తూ, రాష్ట్రంలో సమర్థులైన ప్రభుత్వోద్యోగులున్నారన్న భావం మనం కలిగించి కలిగితే సమస్యలన్నీ హాటంతట అవే పరిష్కారమైపోతాయని ఆయన చెప్పారు.

అన్ని ప్రాంతాలపట్ల సమభావం

ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ఉద్యోగులను సమానదృష్టితోనే చూస్తుందని. ఒక ప్రాంతం వారిపట్ల అమిత అభిమానంతానీ, మిరొక ప్రాంతంపట్ల చిన్నచూపుగానీ లేదని "వారంతా మా స్వంత బిడ్డలవంటివారే"నని ముఖ్యమంత్రి చెప్పారు.

రాష్ట్రపునర్నిర్మాణ సమయంలో తెలంగాణాప్రాంతం ఉద్యోగులకు కల్పించిన రక్షణలను మరో ఐదు సంవత్సరాల వరకు పొడిగించాలని సంఘంఅధ్యక్షుడు చేసిన విజ్ఞప్తిని గురించి అభ్యంతరపరిశీలనగా ప్రస్తావిస్తూ, ఒక ప్రాంతానికి మరొక ప్రాంతం కలిపి, ఒక వ్యక్తికి మరొక వ్యక్తికంటె యోగ్యత తక్కువ అని అనుకోరాదని చెప్పారు.

"పరిపాలనా వ్యవహారాలతో నాకు గత 12 సంవత్సరాలుగా సంబంధముంది. ఒక ప్రాంతం ఉద్యోగులు, మరొక ప్రాంతం ఉద్యోగులమధ్య నాకు భేదభావం లేదు. ఇతరులలాగే మీరూ సమర్థులమని మీలో ప్రతిఒక్కరూ భావించాలి" అని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

తెలంగాణా అభివృద్ధికి అవకాశాలు

తెలంగాణా ప్రాంతంలో అభివృద్ధికి అనేక అవకాశాలున్నాయని, ఈ అవకాశాలన్నిటినీ సాధ్యమైనంత త్వరలో పూర్తిగా వినియోగించుకోవడానికి అందరూ ప్రయత్నించాలని ఆయన చెప్పారు.

మహాసభకు అధ్యక్షత వహించిన రెవెన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు మాట్లాడుతూ, సహజసంపదలూ, మానవ శక్తినీ పూర్తిగా వినియోగించుకొన్నప్పుడే ప్రాంతమైనా నిజమైన అభివృద్ధిని సాధించగలుగుతుందని, రక్షణలు ఎన్నికల్పించినా అదిసాధ్యం కాదని అన్నారు.

తెలంగాణా వెనుకబడిన ప్రాంతం అనడంలో సందేహంలేదు. అయితే, అనంతపురం, కర్నూలు జిల్లాలలోని కొన్ని ప్రాంతాలు తాము చూసుకున్న స్వాతంత్ర్యం లభించి 20 సంవత్సరాలు గడచిన తరువాతకూడా అక్కడి ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించలేకపోవడం

(మిగతా 4వ పేజీలో)

శిస్తుహెచ్చింపు చట్టంపై అప్పీలు చేసుకోవడానికి అనుమతి నిరాకరణ

హైదరాబాద్, జూన్ 14(యు.ఎన్.ఐ)

1967 సంవత్సరపు భూమిశిస్తు హెచ్చింపుచట్టం చెల్లుతుందని గతమార్చి 31 నహైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టులో అప్పీలు పెట్టుకోవడానికి అనుమతించవలసిందిగా సచ్చిన దరఖాస్తులను హైకోర్టు తోసివుచ్చింది. రాజ్యాంగ వివరణకు సంబంధించిన న్యాయ సూత్రం ఇందులో ఏంలేదని ప్రధాన న్యాయమూర్తి శ్రీ జగన్ మోహన్ రెడ్డి, న్యాయమూర్తి శ్రీ కుప్పుస్వామి అభిప్రాయపడ్డారు.

ఎక్కువ పంటలు పండించిన 28 మంది రైతులకు సత్కారం

న్యూఢిల్లీ, జూన్ 14 (పిటిఐ)

గోధుమలు, వరి, చెరుకు పండించి వ్యవసాయాభివృద్ధికి కృషి చేసి అఖిల భారత పోటీలలో బహుమతులు పొందిన 28 మంది రైతులను నేడిక్కడ సత్కరించారు.

28 మంది రైతులకు నేడు నగదు బహుమతులు పంచిపెట్టారు.

ముగురు రైతులకు "కృషి పండిత్" బిరుదు ప్రదానం చేసారు

సహకారాయతి వ్యవహారాల మంత్రి శ్రీ ఎం.ఎస్. గురుపాదస్వామి యీ బహుమతులు పంచిపెట్టారు.

యు.పి. కాంగ్రెస్‌లో తిరుగుబాటు ధోరణులు

లక్నో, జూన్ 14 (పిటిఐ)

ఉత్తరప్రదేశ్ లో మధ్యంతర ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ కాంగ్రెస్ పార్టీలో తిరుగుబాటు మనస్తత్వం పెచ్చు పెరుగుతున్నది.

425 అసెంబ్లీ స్థానాలలో కనీస మూడవ వంతైనా తమకు లభించేటట్టు ఎలా ఒత్తిడి తీసుకురావాలో సరిశీలించడానికి 20 జిల్లాలకు చెందిన 50 మంది యువ కాంగ్రెస్‌వాదులు జూన్ 16వ తేదీవాడు ఇక్కడ సమావేశం అవుతున్నారు.

వీరు అజిత్ ప్రసాద్ జైన్, చతుర్భుజ్ శర్మ వర్గాన్ని బలపరచాలని ఈ యువ కాంగ్రెస్ వాదులు అభిప్రాయ పడుతున్నారు.

సమైక్యతా మండలిలో పాల్గొనడానికి కమ్యూనిస్టుల నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 14 (యుఎన్ ఐ)

వచ్చే వారం శ్రీనగర్ లో జరిగే జాతీయ సమైక్యతా మండలి సమావేశానికి హాజరు కావడానికి కమ్యూనిస్టు పార్టీ నిర్ణయించినది. మండలిలో కమ్యూనిస్టు పార్టీ, వైవిధ్యత్వం కలిగి ఉండాలా లేదా అనే విషయం ప్రస్తుతం విదేశ పర్యటనలో ఉన్న కాంగ్రెస్ తిరిగి వచ్చిన తర్వాత నిర్ణయిస్తారు.

రాజేశ్వర్ హత్యకేసులో ముద్దాయికి కోర్టు నిర్బంధం

హైదరాబాద్ జూన్ 14

గత మే 31న శ్రీ రాజేశ్వర్‌ను కత్తితో పొడిచి చంపిన కేసానికి నిర్బంధించబడిన షేక్ జమాల్ అహమ్మద్ ఉర్ఫ్ అబ్దుల్ సమాలుగవ సిటీ మేజిస్ట్రేట్ శ్రీమతి పద్మావతిదేవి జూన్ 21 వరకు కోర్టు నిర్బంధంలో ఉంచాలని ఉత్తర్వు చేశారు.

ఆరోగ్యశాఖ డైరెక్టర్ జనరల్‌గా దొరైస్వామి పదవీస్వీకారం

న్యూఢిల్లీ, జూన్ 14 (పిటిఐ)

కేంద్ర ఆరోగ్యశాఖ డైరెక్టర్ జనరల్‌గా డాక్టర్ పి. కె. దొరైస్వామి నేడు స్వీకారం చేసారు.

కర్నల్ ఆర్. డి. అయ్యర్ పదవీ విరమణ చేయడం వల్ల ఏర్పడిన ఖాళీలో డాక్టర్ దొరైస్వామిని నియమించారు.

మౌలాలీ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

ఏడుగురికి స్వల్పంగా గాయాలు

హైదరాబాద్, జూన్ 14 (పి.టి.ఐ.)

మౌలాలీలోని ఒక ఫ్యాక్టరీలో నేడు అగ్నిప్రమాదం సంభవించి ముగ్గురు పారిశ్రామిక నిర్బంధితోసహా ఏడుగురికి గాయాలు కలిగినవి.

ఫ్యాక్టరీలోని కొత్తభట్టీని పరీక్ష చేస్తున్న సమయంలో ఈఅగ్నిప్రమాదం సంభవించినది. ఇంజనీరింగ్ మూవర్ పెయింట్లు అక్కడేఉన్నారు, వీరో గ్యాస్ గొట్టాలలో నుండి లీక్ అయినందున ఈ ప్రమాదం సంభవించినది

గాయపడిన వారిని గాంధీ ఆస్పత్రికి చేర్చారు, ఐదుగురికి స్వల్పగాయాలు తగిలినవి. ఇద్దరు మాత్రం తీవ్రంగా గాయపడినారు.

ప్రయాణీకులులేక ప్రత్యేకరైళ్లు రద్దు

న్యూఢిల్లీ, జూన్ 14 (పిటిఐ)

జూన్ 18, 23, 25 తేదీలలో న్యూఢిల్లీ నుండి బొంబాయికి వెళ్ళవలసిన ప్రత్యేక రైళ్ళను తగినంత మంది ప్రయాణీకులు ముందుకు రానందుకుగా రద్దుచేసినట్టు ఉత్తర రైల్వే అధికారులు నేడు ప్రకటించారు.

పంచాంగం

శనివారం, జూన్ 15

స్వస్తిశ్రీ శోభకృత్సంవత్సర జ్యేష్ఠశుక్ల పంచమి ఉదయం గం 11-50 నిల వరకు. తదుపరి షష్ఠి ధనిష్ఠ రాత్రి గం. 10 31 నిల వరకు తత్పశ్చాత్ శతభిషం వర్జ్య లేదు.

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ పెళ్ళుకు పనికూ క్షౌరాలంగ సంబంధ విషయములకూ - వ్యాపారసంబంధ విషయములకూ గృహారంభ యందు మార్పులకూ శుభము.

మధ్యాహ్న పాయం సమయములు ఏ కొత్త ప్రయత్నములకూ శుభము కాదు. బహిరంగ సభలు, పెళ్ళుకు పనికి ఉద్యోగ ప్రయత్నములు, వ్యాపారపు ఒప్పందములు గృహారంభములు భూములు కొనుగోలు దీయుట శుభఫలితములనీయ నీయజాలవు

వ్యాపారిక గం:- వెండిబంగారములు వస్త్ర, జనరల్ స్టోరులు, యథాతథముగా నుండును. నూనెలు. నూనెగింజలు, ధరతగ్గును.

ఆంధ్రభూమి

శనివారం, 15 జూన్ 68

ఉదయమునొంది యస్తమయ మొందెడుదాక యథోచితంబు న త్పథమున నుడి మానవుండుదారత లోకహితం బొనర్ప నా ప్పిదమగు నంచు భాస్కరుండు వెయికరంబులు సాచి చాటు నా నదె యుదయించి మించి యవరాద్రిని సంజను నస్తమించెడిన్.

—మున్నంగి...శర్మ

అభినందనీయమైన సదస్సు

గురువారం నాడు మన రాజధాని నగరంలో జనసంబంధశాఖ మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ ఏర్పాటు చేసిన పుర ప్రముఖుల సమావేశం అనేకరీతుల ఉపయుక్తమైనదని అహరాతులైన వారిలో నిష్పాక్షిక దృక్పథముగల వారి ప్రత్యక్షానుభవ జనితమైన అభిప్రాయమది. అట్టి "మైనారిటీ" మేధావులకు, జిజ్ఞాసువులకు పాక్షికదృష్టితో సమావేశ ఫలితాలను అవలోకించవలసిన ప్రమేయం లేదు. సదాశయంతో సమన్వయ తత్పరచిన ప్రేరణలను రంగు కళ్లద్దాలతో తిలకించవలసిన అగత్యం అంతకన్నా లేదు.

మంత్రి శ్రీ లక్ష్మణ్ గారు అత్యవసరమైన సదస్సును సమీకృతం చేశారు. కార్యక్రమ నిర్వహణలో ఆయన నిర్భయధోరణి అభివ్యక్తమైనది.

అదే విధంగా సదస్సునకు అధ్యక్షత వహించిన మన ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు తన సంకల్పదీక్షను సువ్యక్తం చేశారు. మాటలలో కటువుదనాన్ని వివర్జించినా, అధికేతన ప్రక్రియను ధారాళంగా వినియోగించి దిటవుతనాన్ని స్పష్టంగా, పల్లటణంగా తెలియచెప్పారు. . . . . .

అంతవరకూ శ్లాఘనీయమైనది. కార్యక్రమంలోని తక్కిన మూడనీయుల గాంచనలలోగాని, ఉపన్యాసమధే పేరిట వెలువరించిన అభిప్రాయాలలోగాని (కొద్ది సంఖ్య జిజ్ఞాసువులను మినహాయిస్తే) సమ్యక్ దృష్టి, మూలసమస్య అవగాహన, రెండూ "పట్టాలు" తప్పినవి. ప్రతి జాతీయసమస్యనూ పార్టీ సమన్వగా రూపాంతరం చెందించే నేర్పు, లేదా రాజకీయ ఐంద్రజాలిక విద్యా ప్రావీణ్యంలో ప్రతిపక్షాలు పట్టభద్రులై నానినిపిస్తున్నది. లేనినాడు మూలసమస్యనువిస్మరించి, శాఖాచంక్రమణం చేయడం లోని అంతరార్థం సులభగ్రాహ్యం కానేరదు.

ఇట్టి ఘట్టంలో లేదా సదస్సు ఏర్పాటులో, ముఖ్యమైన రెండు మూడు లోపాలను పేర్కొనడం అనివార్యం. ఒకటి: రెండు వందలకుపైగా ఆహూతులు సమావేశమైనప్పుడు, ప్రతి ఒక్కరూ మనసువిప్పి అంతరంగ భావాలను సంపూర్ణంగా వివరించడానికి అవకాశం ఉండిఉండదు! తత్ఫలితంగా భావ ప్రకటనకంకోదానికి పాల్పడుతుంది. పెద్ద అవరోధమది రాజకీయ ఒత్తిడులకూ, వైయక్తికమైన హృదయస్పందనలను అర్థంచేసుకుని, పూర్ణమైన ప్రేరణలను ఆకళించుకుని ముందుగానే నివారణ చర్యలు తీసుకోవడానికూ, మధ్య నిడివియైన అగాధం ఉన్నది.

అక్కడే మన పోలీసు "ఇంటలిజెన్సు" శాఖ కొంతవరకూ విఫలమవుతున్నది. కారణాలు అనూహ్యం.

అనువుగా దొరికిన రెండు శాఖలున్నవి మొదటిది పోలీసు శాఖ ఆ శాఖలోని వారందరూ స్ఫటికంవంటి నిర్మలమూర్తులని ఎవరూ అనలేరు. అంతమాత్రాన ఆద్యంతం అందూ కల్మిలుపకరం ఉంతవ్యం కానేరదు నిష్పత్తిని నిర్దేశించడంకష్టం పోలీసు శాఖ అధిపతుల విధి నిర్వహణలో భయం ప్రవేశించింది ఆయా సందర్భాన్నిబట్టి సమయోచితమైన ఓర్మి వహిస్తే అసత్యులనే విమర్శకు గురికాక తప్పదు రంగంలోకి దిగి అరాజకత్వాన్ని అణచివేస్తే అంతకన్న తీవ్రమైన విమర్శలను ఎదుర్కొవాలి. కర్తవ్యమేమిటి? పరోక్ష విమర్శలకు యథార్థమైన సమాధానం యివ్వలేరు.

పోలీసులు గగనసీమ నుండి దిగిరాలేదు సమకాలీన సంఘానికి చెందినవారే గనక, అల్పమో, అనల్పమో రాగద్వేషాలు వారిలోనూ ఉండి తీరుతాయి రాజకీయ రుతుపవనాలకు వారు సైతం వాసులే సమకాలీన సాంఘిక రుగ్మతలకు అతీతంగా వ్యవహరించాలని వారి నుండి ఆశించడం అత్యాశ.

రెండవ వర్గం పత్రికా రచయితలు. వారు "రాజకీయ పురోహితులు" వారిపైన బోలెడు ఆండలున్నవి వారేమిచేయగలరు?

ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానంద రెడ్డిగారు ప్రభుత్వ కర్ణధారి గనక, సమంజసమైన కొన్ని హెచ్చరికలు చేశారు కట్టుకథలను కల్పనా కథలను ప్రచురించిన "కొన్ని" పత్రికలను గట్టిగామందలించారు అవశ్యం చేయవలసిన హెచ్చరిక అది. సత్యాన్ని గ్రహించిన పిమ్మట, దిట్టదనాన్ని చెప్పడానికు ఆయన కించిత్తు వెనుకాడలేదు

పత్రికారంగంలో ఆయనపేర్కొన్నలోటుపాట్లకు యింకొకటి చేర్చవలసిఉన్నది ముఖ్యమంత్రి ప్రసంగంలోని కీలకమైన అంశాలు ప్రచురణలో విస్మరింపబడినది. అంతేగాదు విషయ ప్రాధాన్యంకన్న వ్యక్తిప్రాధాన్యం అందలమెక్కింది. ఆశ్చర్యం లేదు చిరకాలం నుండి వస్తున్న ఆచారమది ఒకానొక పార్టీ వాగ్గుడు శాఖాచంక్రమణంవలె ప్రసంగించినా అట్టి ప్రసంగానికి అనర్హమైన ప్రచారం లభిస్తుంది మేధావి వర్గానికి చెందిన వ్యక్తి ఉపయుక్తమైన అంశాలను పేర్కొన్నా, వాటికి సముచితమైన ప్రచురణభాగ్యం లభించదు. జాతీయవిలువలు ఆవిధంగా ఉన్నవి: "ఇది (సంఘర్షణ) మతపరంగా కాక శాంతి భద్రతల సమస్యగా తీసుకుని తదనుగుణంగా వ్యవహరించాలి ఎవరు దోషులైనా శిక్షించాలి. అంతేగాని, మతం ఎరిట మైపూతలవల్ల అసలు సమస్యకు పరోక్షంగా దోహదం చేసినట్లవుతుంది" అని ఒక మేధావి అన్నప్పుడు; సలహా ప్రాముఖ్యాన్ని విస్మరించి రాజకీయ నేతల వత్తిరాట్నపురోదకు ప్రాముఖ్యమివ్వడంపత్రికల దౌర్బల్యం ఏమైనప్పటికీ శ్రీ కొండా లక్ష్మణ్ గారి కార్యదీక్షకు ముఖ్యమంత్రిగారి దిట్టతనం, నిండారా అభినందించదగినది

ఫ్రాన్సులో అలజడులపై రష్యా వైఖరి

ఏ పక్షానికి చెందిన ఏ పరిశీలకుడూ ఫ్రాన్సులో జరుగుతున్న ఘటనలను నిరాకరించ లేయలేడు. కోటి మంది సమ్మె విధులలో పాల్గొనడము (భారీ కేడ్రు). ఇల్లాంటిది ఏమాత్రాదు. పదేళ్ళ కోమారు కూడా జరగదు.

కొన్ని పాశ్చాత్య దేశాలలో ముఖ్యంగా అమెరికాలో పత్రికలు ఫ్రాన్సులో సమ్మె వుద్యమం పుర్జృతం అవుతూండడం చూసి కాపాటంగానంతో సంతోషపడినప్పటికీ ఈ ఘటనల పరిణామాలలో జనరల్ డిగాల్ ప్రభుత్వం పడిపోయి "అట్లాంటిక్ కూటమికి అనుకూలమైన" శక్తులు అధికారంలోకి వస్తాయనీ, ఫ్రాన్సు విదేశాంగ విధానాన్ని వెనక్కి మళ్ళించి, ఉత్తర అట్లాంటిక్ కూటమి పలుకుబడిలోకి తెస్తారనీ వారు ఆశిస్తున్నట్లు తోస్తుంది ఆ విధంగా ఫ్రాన్సులో జరుగుతున్న ఘటనల్ని వారు అమెరికా విదేశాంగ విధాన లక్ష్యాల కోణ నుంచి పరిశీలిస్తున్నారు.

మూలకారణం

ఫ్రాన్సులో పరిస్థితి ఎంత చక్కదిద్దుకుంటవున్నా, ఆకేళవు అంతరంగిక వ్యవహారాలలో వెలుపెట్టడం తప్పుపని యని మా అభిప్రాయం. ఆ దేశప్రజలు మంచి పరిపక్వతగలవాళ్లు. వారికెంతో కాలీయ అనుభవం వుంది. కీలకములయిన తమ హక్కులూ స్వాతంత్ర్యాలు కోసం జరిపే పోరాటాలకూ వ్యవస్థాపరమైన అవకాశాన్నికి మధ్యలో లేదాన్ని చూడగలవారూను.

నిష్పక్షపాతంగా పరిశీలించేవారికి ప్రస్తుత పరిణామాలకు కీలకం ఏమిటో స్పష్టంగా తెలుస్తుంది ఈ ఉప్పెనకు మూలకారణ గుత సంస్థల లాభాల కోసర పళ్ళ తరబడి కార్మికప్రజల ప్రయోజనాలను బలిపెడుతూన్న సామాజిక విధానంలో వుంది. జనరల్ డిగాల్ ప్రపంచరంగంమీద మంచి దూరదృష్టితో వ్యవహరించేవాడే. కాని దేశంలోపలి పరిస్థితులలో వస్తున్న పరిణామాలనూ దూరదృష్టి తెలివాడినిస్పష్టపడిపోయింది కార్మికవర్గంలో పలేళ్ళుగా పేరుకుపోయిన అసంతృప్తి పేడు పేలికవచ్చి, దేశం అంతటా వ్యాపించింది. అణగి మణగి వున్న గ్రామప్రజల వ్యతిరేకతను ప్రజ్వరిల్ల చేయడంలో విద్యార్థి ప్రదర్శనలు నిప్పురవ్వలుగా పనిచేశాయి.

పెమ్మెదారులు ఒకవేపున ఫ్యాక్టరీలను హస్తగతపరచుకొంటూనే రెండో వేపున దేశంయొక్క సమస్తగల కార్యశాల పరిజ్ఞానాన్ని, గొప్ప కాంక్షీయ చైతన్యాన్ని కవలరచారు. అదిచూస్తే, వారినిర్మాణం ఎంత బలంగా ఉన్నంతగా వుందో అర్థమవుతుంది. కార్మికులు లమా ప్రేడ్ యూనియన్లనూ, కార్మిక వర్గంయొక్క ప్రధానమైన సమీకృత శక్తి కార్మికవర్గంయొక్క, గ్రామీణ ప్రజలయొక్క ప్రాథమిక డిమాండ్లను నిలకడగా నియమబద్ధంగా బలపరుస్తున్న ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీని మెచ్చుకోవలసి వుంటుంది

వ్యతిరేక శక్తులు

రెండో దిశగా, ఘటనల అనురూప పరిణామాన్నిగాక వ్యతిరేక పరిణామాన్ని వాంఛించే పలు తరహాల "తీవ్రవాదులూ". ఫ్రెంచి ప్రజల ఈ పోరాటానికి అలాంటి రూపం ఇవ్వడానికి ప్రయత్నిస్తున్న మితవాద శక్తులూకూడ నిర్మాణయుతమైన ఈ విప్లవ గతి

జాగ్రత్త దాద్యాన్ట్స్

క్రమంలోకి వచ్చి చేరుతున్నాయని ఎవ్వరికైనా అవగతమౌతుంది. సార్బోన్ విశ్వవిద్యాలయానికి చెందిన ట్రాట్స్కీవాదులూ, నైబాలు కూడా అయిన "విరవిప్లవకారి" విద్యార్థి ముఖాలు గుప్పెడు పేలాలు వేయించుకు తినడం కోసం పారిస్ నంతనూ మహానందంగా మట పెట్టేస్తారు.

ఈ దుస్సాహసికులు విద్యార్థి వుద్యమాన్ని కార్మిక వర్గంలోనికి, కార్మికప్రజలను వారికి కాయకత్వం వహిస్తున్న రాజకీయ పార్టీలూ, ట్రేడ్ యూనియన్లనుంచి విడతియ్యాలని చూస్తున్నారు. "విప్లవాని"కి ఇందుమించుద్రోహం చేసిందని ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీని వారు "విప్లవ" పదజాలం మాటున నిందిస్తున్నారు. కార్మికవర్గంయొక్క ప్రధాన ప్రయోజనాలను గురించి శ్రద్ధవహించ కార్యభారాయుతంగా పరిణామాలను పరిశీలిస్తూ పని చేస్తున్న ట్రేడ్ యూనియన్లు, ఫ్రెంచి విద్యార్థుల జాతీయ యూనియనులోని "అతివాద" శక్తులుచేస్తున్న క్రియాకలాపాలకు సమయం పరిజ్ఞానాలేదని బలపరచనందుకు నిందిస్తున్నారు.

ఈ "అతివాద" శక్తులకు సిద్ధాంత బలం కూడుస్తున్న వారుకూడా అస్పుడే బయటకువచ్చారు, ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ "గుత్త బూర్జువావర్గంతో మిలాఖత్ అయింద"ని పెకింగ్ పత్రిక అన్నిన్ రిపోపాలోనిందిస్తూంది. పార్టీ నుంచి పోయినవారిని, దోషులనూ వైపాధనంతో కూర్చినిర్మించిన "మార్క్సిస్టు లెనినిస్టు" ఫ్రెంచికమ్యూనిస్టుపార్టీ అనబడేదాని ప్రతినిధులను ఆ పత్రిక అభినందిస్తూంది

దుస్సాహసిక విధానం

సాధారణంగా అమెరికా గూఢచారి సంస్థలు ఇలాంటి పరిస్థితులలో ఆశ్చర్యమవుతుంది. కార్మికులు కేవలం ఆర్థికపరమైన డిమాండ్లతో సంతృప్తిపడి, రాజకీయ అధికారం కోసం పోరాడకపోతే ఆ సంస్థలు ఆశ్చర్యపడవు. కాని ఈ సారి అలా జరగలేదు. కార్మికులు రాజకీయ అధికారం కోసం పోరాడుతున్నారు. ఇదంతా అమెరికా గూఢచారి సంస్థలకు ఆశ్చర్యం కలిగించింది. ఫ్రాన్సులో అస్థిరత్వం ఏర్పడితే అమెరికా విధానాలకు ఆటంకాలు కలుగుతాయని వారు భావించారు. కాని ఫ్రాన్సులో పరిస్థితి అమెరికా విధానాలకు అనుకూలం. కమ్యూనిస్టు వ్యతిరేక రోధులు మన కనబడకపోతే "అర్నాల్ డ్ దెబెనిదే" అనే పాటకు పేరిశారు "అర్నాల్ డ్ దెబెనిదే" లో ప్రానిస్ బ్యాసన్ చదువుతే మావో సేటుంగ్ దుస్సాహసిక ముఠాలాగాలూ, అమెరికా గూఢచారిసంస్థ అభిప్రాయాలూ ఎంతవిన్నిహితంగావున్నాయో తెలుస్తుంది ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ, జనరల్ కన్ఫెడరేషన్ ఆఫ్ లేబర్ సంస్థ హేతుబద్ధంగా సంయమనంతో వ్యవహరిస్తున్న తీరుకు కారణం సోవియట్ యూనియన్కు ఇంకా జనరల్ డిగాల్ తో పని తీరలేదు గనుక వంటూ దెబెరా, తెలుపుతున్నాడు.

హఠాత్తుగా ఫ్రెంచి కార్మిక వర్గం మీద ప్రేమపొర్లుతు వచ్చి న్యూయార్క్ టైమ్స్ ప్రతిక ఒక సంపాదకీయంలో ఆ అభిప్రాయాలనే వెలిబుచ్చింది. అట్టడుగు ప్రజలు చేస్తున్న తిరుగుబాటును "ఫ్రెంచి కార్మికులు, విద్యార్థులు, రైతుల హక్కులను చానిలో బలపరిచారు. "దౌర్జన్య చర్యలు కూడదు" అంటున్నందుకూ ప్రజాతంత్ర ప్రభుత్వాన్ని పర్యవరత ప్రయత్నిస్తున్నందుకూ అందులో ఫ్రెంచి కమ్యూనిస్టుల్ని విమర్శించారు.

ఫ్రాన్సులో అవ్యవస్థా, కల్లోలమూ కలుగుతే లాభించేది ఎవరికో ఎన్నిన్ యిపోవో, న్యూయార్క్ టైమ్స్ వ్యాసాలు చదివితే అర్థం అవుతుంది.

ఫ్రాన్సులో ప్రస్తుత ప్రభుత్వం పోవాలని కోరేవారు దేశంలోనూ, బయటా కూడా వున్నారు. అయితే, శ్రేయస్కామ్యాయంగా ప్రజాతంత్ర ప్రభుత్వాన్ని పర్యవరతాలని వారు కోరడం లేదు. దానిస్థానే అమెరికా విధానాలకు పెద్దపీటలేసే ప్రభుత్వం ఏర్పడాలని వారు కోరడం సంస్కారం చేదుపుకోవాలటమూమాత్రమే వారిది. అంతర్జాతీయ రంగంలో అమెరికన్ సామ్రాజ్య వాదం నుంచి స్వాతంత్ర్యంగా వ్యవహరిస్తున్న రాజ్యాధినేతలు, యూరపు ఖండం భద్రతకోసం, ఉద్రిక్తతల పరిధి పుర్రోసం, శాంతికోసం గట్టిగా పనిచేసిన దేశంఅది అటువంటి స్వతంత్ర ఫ్రెంచి విధానాన్ని భక్షించడానికి అనువరించేవారెవరుగాని, చాన్సిస్తే మా పాపుతూతి పుండడం తప్పదు.

'రజా ప్రదర్శన్' ఆంధ్రలో పర్యటన

హైదరాబాద్, జూన్ 14

దేశరక్షణ నిమిత్తం జరిపిన సన్నాహాలూ, రక్షక బలాలవారు ఉపయోగించే కవరశాల పర్యవేక్షణలూ అయుధాలూ ఇతరపాకుర్లని అంశాలతో అందమైన ఇతర అంశాలనూ గురించి ప్రజలకు సులభంగా బోధపరిచేందుకు గాను ఏర్పాటైన "రజా ప్రదర్శన్" బ్రాడ్ గేజ్ రైలు ప్రస్తుతం మధ్యప్రదేశ్ లోఉన్నది కేరళ రాష్ట్రంలోని కొన్నిచోట్లకు వెళ్ళి జూలై 4వ తేదీ నుంచి 6వ తేదీవరకూ గుంటూరు జిల్లాలోని ఒంగోలులోనూ, 7వ తేదీ నుంచి 9వ తారీకు వరకు తణాలిలోనూ, 11వ తారీకు నుంచి 15 తారీకు వరకు విజయవాడలోనూ 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రాజమండ్రిలోనూ 21వ తారీకు నుంచి 23వ తారీకు వరకు కాకినాడలోనూ ఈ సంచార ప్రదర్శనమ్ జరుగుతుంది

రాష్ట్రపతి గౌరవార్థం టిటో విందు

బ్రియోని, జూన్ 14 (ఎ పి.)

యుగోస్లావియా అధ్యక్షుడు టిటో ఆయన సతీమణి గౌరవార్థం ఇక్కడ రాష్ట్రపతి గాక్టర్ జాకీర్ హుసేన్ గౌరవార్థం విందుచేశారు.

యుగోస్లావియా ఉన్నతాధికారులు, రాష్ట్రపతి పరివారంలోని సభ్యులు ఈ విందుకు హాజరైనారు.

సదాశివపేటలో ఆస్పత్రి వార్డుకు ప్రారంభోత్సవం

సదాశివపేట, జూన్ 14

సదాశివపేట ప్రభుత్వ ఆస్పత్రిలో కొత్తగా నిర్మించిన పురుషుల వార్డునకు రాష్ట్రఆరోగ్యశాఖ మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు ఈనెల 7వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

స్థానిక ప్రజలు విశాలంగా ఇచ్చిన 16వేల రూపాయలతో ఈ వార్డు నిర్మించారు ఈవార్డులో ఉపయోగించే పరికరాలు పడకలు ఖరీదున్నక్ బట్టల వర్తకుల సంఘం కిరాణా వర్తకుల సంఘం 5వేల రూపాయల విరాళం ఇచ్చారు

సదాశివపేట పట్టణ మునిసిపాలిటీ ప్రధాన చైర్మన్ శ్రీ టి. వెంకటేశం గుప్త, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు స్వాగత ప్రసంగం సమర్పించారు.

మెదక్ జిల్లా వైద్య శాఖాధికారి డాక్టర్ తిలక్ ప్రసంగిస్తూ సదాశివపేట ఆస్పత్రిని పునర్నిర్మాణం చేసి ఆధునిక వైద్య సౌకర్యాలను కల్పించి నిల్వుదిని పెంచడం ద్వారా ఈ ఆస్పత్రి స్థాయినిపెంచి పెంచడం వలసిన అవసరాన్ని పేర్కొని చెప్పారు.

ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సభ్యాన ప్రసంగానికి సమాధానమిస్తూ పొరపాటుకొని ప్రజలకు మరి విరాళాలు చేకూరితే ఆస్పత్రిలో వార్డు నిర్మించిన దుకు సదాశివపేట మునిసిపాలిటీని అభినందించారు. ప్రభుత్వం ప్రమేయం ఆర్థిక చిక్కులను ఎదుర్కొంటున్నదనీ. పరిస్థితి మెరుగైన తరువాత ఈ ఆస్పత్రిలో అదనంగా నిల్వుదిని నియమించే విషయం పరిశీలిస్తామని చెప్పారు

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ వి. జగపతిరావు ప్రసంగిస్తూ మెదక్ జిల్లా అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నదనీ, ఈ జిల్లా బహుళా దృష్ట్యా చూస్తే ప్రస్తుతగల వైద్య సౌకర్యాలు పరిధంగానూ సరిపోదని అన్నారు.

ఈ జిల్లా ప్రజలకు ఇతోధికంగా వైద్య సౌకర్యాలు సమకూర్చాలని వైద్యశాఖా మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు

జిల్లా కలెక్టర్ శ్రీ వి. పి. రామారావు స్వాగత పత్యుడు శ్రీ నరసింహారెడ్డి శ్రీ బిట్టల బుర్యయ్యకూడా ప్రసంగించారు. మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ భాగభూషణం వందన సమర్పణతో సభ ముగిసినది.

ఇనామ్‌గూడా యువజన సంఘ ఎన్నికలు

హైదరాబాద్, జూన్ 14

హైదరాబాద్ నూర్పు శాఖాధికారి ఇనామ్‌గూడా గ్రామంలోని యువజన సంఘం సర్వసభ్య సమావేశం ఈ నెల 12వ జరిగింది సమావేశానికి జాటసింగా రము యూత్ క్లబ్ ఒక అధ్యక్షుడు మహమ్మద్ అబ్బాసీ అధ్యక్షత వహించారు. సమావేశంలోజరిగిన ఎన్నికలలోసంఘం నూతన కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికైనారు.

ఏ నారాయణ అధ్యక్షుడు బి. నర్సింహా ఉపాధ్యక్షుడు వీ ఈశ్వరయ్య కార్యదర్శి ఏ అంజనేయులు కోశాధికారి మరి ఏడుగురు కార్యనిర్వాహక వర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

భిక్కనూర్ సహకార సంఘం ఎన్నికలు

దోమకొండ, జూన్ 14

నిజామాబాద్ జిల్లాదోమకొండ పంచాయతి సమితి ప్రాంతంలోని భిక్కనూర్ గ్రామంలో నిజాల సహకార సంఘం కార్యనిర్వాహక వర్గం ఎన్నికలు జరిగినవి. దిగువ పేర్కొన్నవారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

జాటిపాముల రామస్వామి అధ్యక్షులు, పి. లింగయ్య ఉపాధ్యక్షులు, దళారిపల్లి కోశాధికారి గజ్జి వెంకయ్య పి లింగయ్య, పెరుమాళ్ళ జాలిలింగం, ముప్పర్లవారాయణ, గాజుల గంగయ్య సభ్యులు.

ప్రైవేటు వైద్యుల సంఘం ఎన్నికలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 14

ప్రస్తుతం వైద్యవృత్తిలో ఉన్న ప్రైవేటు వైద్యులకు భారతీయ వైద్య మండలి చట్టాన్ని వర్తింపజేయరాదనీ ఈ వైద్యుల గురించి సమగ్ర పూర్తిగా పరిష్కారమయ్యే వరకు ఈ చర్యను వాయిదా వేయాలని రాష్ట్ర ప్రైవేటు వైద్యుల మహాసభ ఇటీవల ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినది

కుటుంబ నియంత్రణ కార్యక్రమం అమలులో ప్రభుత్వానికి తోడ్పడాలని ఈ సమావేశం నిర్ణయించినది.

రాష్ట్రసంఘ కార్యవర్గానికి జరిగిన ఎన్నికలలో దిగువ పేర్కొన్నవారు ఎన్నికైనారు.

డాక్టర్ వి చంద్రశేఖరరావు, అధ్యక్షులు డాక్టర్ కె తుళ్ళశాస్త్రి, డాక్టర్ యస్.పి. ఆనందరాజ్ ఉపాధ్యక్షులు. డాక్టర్ ఆర్. సంపూర్ణమ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎల్.పి. భట్ డాక్టర్ సూర్యలి గమ్ సంయుక్త కార్యదర్శులు.

ఢిల్లీకి ఐక్యఅరబ్ రిపబ్లిక్ వాణిజ్య ప్రతినిధివర్గం రాక

న్యూఢిల్లీ, జూన్ 14

ఇండియ్య విషయాలనుగురించి చర్చించేందుకుగాను నలుగురు సభ్యులతో కూడిన ప్రతినిధివర్గం ఒకటి ఐక్య అరబ్ రిపబ్లిక్ నుండి గత బుధవారం ఇక్కడకు వచ్చింది. ఐక్య రిపబ్లిక్‌లో ఆర్థిక విషయాలు విదేశవ్యాపార మంత్రిత్వశాఖలో డైరెక్టర్ జనరల్ ఇబ్రహీం-ఎల్-డి-సూకీ ఇమామ్ ఈ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తున్నారు.

ఈ పర్యటనలో పాల్గొనే భారత ప్రతినిధివర్గానికి వాణిజ్య మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ వి. కె అలూజా నాయకత్వం వహిస్తారు.

భారత ఐక్యఅరబ్ రిపబ్లిక్ దేశాల మధ్య వాణిజ్యం సుమారు రెండేండ్లలో పెరిగింది ఈ రెండు దేశాల మధ్య, 1961-62లో 24కోట్ల రూపాయలకు పైగా వ్యాపారం జరుగగా 1966-67 సంవత్సరానికి అది సుమారు 48 కోట్ల రూపాయలకు పెరిగింది

1967 మార్చి 18 నేదీమ ది 1968 మార్చి 31వ తేదీవరకు మనదేశం ఐక్య అరబ్ రిపబ్లిక్‌కు చేసిన ఎగుమతుల విలువ సుమారు 27కోట్ల 60 లక్షల రూపాయలు సుమారు 31 కోట్ల రూపాయలు విలువజేసే సరకును ఐక్య రిపబ్లిక్ నుండి దిగుమతి చేసుకున్నాము ఈ యాకు పండ్లరసం, పొగాకు, రసాయనిక వస్తువులు, మిశ్రమాలు, రబ్బరుతో తయారైన వస్తువులు, జాగిత, అట్టలు, నూలు, ఇనపజార వస్తువులు, లోహపువస్తువులు, యంత్రాలు రవాణా పరికరాలు మొదలైనవి మనదేశం నుండి ఎగుమతయే వస్తువులలో ప్రధానమైనవి వస్త్ర మొదలైనవాటిని ఐక్యరిపబ్లిక్ నుండి దిగుమతి చేసుకుంటున్నాము.

బ్రిటిష్ పరిశ్రమలలో పెట్టుబడి పెరుగుదల

లండన్, జూన్ 14

ఈ సంవత్సరం బ్రిటిష్ పరిశ్రమలలో పెట్టుబడి ఎక్కువయింది 1969 లో కూడా పరిస్థితి అదేవిధంగా ఉంటుందని 1967 డిసెంబరులో వేసిన అంచనా పరయినదని బ్రిటిష్ వ్యాపారస్థుల ఉద్దేశాలను గురించి ఇటీవల జరిపిన విచారణ ఫలితాలు రుజువు చేస్తున్నవి.

బ్రిటిష్ వాణిజ్య మండలి మేలో యీ విచారణ జరిపింది ఫలితాలు నిన్న ప్రకటితమయినవి పెట్టుబడి ఎంత ఎక్కువ చేయదలచినది చెప్పవలసినదిగా యీ విచారణలో అడగలేదు. పెట్టుబడిలో మార్పులేమయినా ఉండబోతున్నవా అని మాత్రమే అడిగారు. 1967-1968 మధ్య కాలంలో పెట్టుబడి నూటికి సుమారు 5 వంతులు పెరిగే సూచన కనిపించినది

1967డిసెంబరులో యీఅంచనా వేసినప్పుడు కొన్ని అనిశ్చిత పరిస్థితులున్నవి పౌనులువున తగ్గింపు పర్యవసానాలేలా ఉండబోతవో అప్పటిలో తెలియదు జనవరిలో ప్రభుత్వం కొత్తఆర్థిక చట్టం దిట్టాలను ప్రకటించకముందు ఈఅంచనా తయారయినది.

ఆర్థిక్యం పరియనదేనని ఈ సంవత్సరం మేలో జరిగిన విచారణ ఫలితాలు విశదం చేస్తున్నవి.

అయితే యీ సంవత్సరం మొదటి మూడు నెలల్లో కొన్ని పరిశ్రమలలో పెట్టుబడి తగ్గిపోవడాన్నిబట్టి తొలి అంచనాలో అనుకున్నదానికంటె అల్పంగా పెట్టుబడి ఎక్కువవుతు దని తేలుతున్నది. ఇట్లా జరిగే పక్షంలో 1967-1968లో పెట్టుబడి పెరుగుదల నూటికి 5 వంతులకంటె తక్కువగా ఉంటుంది.

కేరళకు ధాన్యంరవాణా

నిజామాబాద్ జూన్ 14

అనుకున్న లక్ష్యంప్రకారం కేరళ రాష్ట్రానికి గత మే నెలలో 60 వేల టన్నుల బియ్యం ధాన్యం ఆంధ్రప్రదేశ్ నుండి రవాణా జరపవలసి వుండగాదానిలో మధ్యలో కేవలం 61,429 టన్నులను రవాణా చేసి ది ఇందులో 56,752 టన్నులు విజయవాడ డివిజన్‌లోని స్టేషన్లలోను మిగతా 4 677 టన్నులు నిజామాబాదు డివిజనులోని స్టేషన్లలోను కొత్తగా చేయబడ్డాయి.

ప్రజావాణి

టీచర్ల తొలగింపు

ఆర్యా!

టీచర్లను ఉద్యోగములోనుండి తొలగించాలని ప్రభుత్వము జారీచేసిన ఉత్తర్వులను ఉపసంహరించాలి. ఇప్పటికే ఆకలి బాధలతో అలమటిస్తున్న ప్రజలు పస్తులతో పస్కువ శతముతో పిల్లలను, వారి కుటుంబమును పోషించుకోలేకపోవడం వల్ల కుటుంబమును పోషించుకోలేక పిల్లలను, బాలాశిష్టముగా జీవిస్తున్న ఉపాధ్యాయులను ఉద్యోగాలనుండి తొలగిస్తే వారి జీవితము ఏమికావలెను. ఇటువంటి తీవ్రచర్యలు గైకొంటే దేశంలో అల్లరులకు అరాచకానికి మరింత ప్రోత్సాహం లభిస్తుంది ప్రభుత్వం తన దురుపాలకులకు తగ్గించుకొని వేరో విధంగా ఇతర వనరులను సమకూర్చుకొనవలెను.

ఉపాధ్యాయులను రిట్రెంచ్ చేయకూడదని తగిన సదుపాయములు కలిగించుచ్చల్లని ఉత్తర్వును వెంటనే జారీచేయాలని ప్రభుత్వమును కోరుతున్నాను.

వౌటుపల్లి యం. కె. రావు

* * *

ఖమ్మం దేవాలయం విద్యుదీకరణ

ఆర్యా

ఖమ్మం పట్టణములో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయమునకు "కరెంటు" సౌకర్యము లేకుండుటచే ప్రజలకు ఇబ్బందిగా యున్నది. ఇది పురాతన దేవాలయము. దీని మూలమునే దీనికి "స్థంభాద్రి" అన్న పేరు వచ్చినది దేవాలయములో విద్యుదీపాలు లేనందున స్త్రీలకు, పిల్లలకు కొంత కష్టముగా ఉంటుంది

విద్యుచ్ఛక్తి సరఫరా యున్నచో ఆలయము శోభాయమానముగా యుండుటయే కాక ప్రజలకుకూడా సౌకర్యముగా వుండును. కావున అధికారులు గమనించ ప్రార్థన.

కె. అచ్యుతరావు

మామిళగూడెం:
ఖమ్మం

* * *

బస్సు స్టాండువద్ద షెల్టర్ ఆవశ్యకత

ఆర్యా!

నిజామాబాదు నగరములోని పులాంగ్ బస్సుస్టాపువద్ద షెల్టర్ నిర్మించలేదు. పులాంగ్ బస్సు స్టాపు హైదరాబాదు రోడ్డులో గలదు. ఇదే నిజామాబాదు చివరి బస్సుస్టేజీ ఇచ్చటి నుండి మందలాది ప్రయాణీకులు బస్సులలో ఎక్కుచుందురు. దిగుచుందురు. ఈ బస్సు స్టాపువద్ద షెల్టర్ లేనందున ప్రయాణీకులు ఎండ కాలమందు. వర్షకాలమందు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున ఆర్.టి.సి.

వచ్చే 5 యేళ్ళవరకు రసాయనిక ఎరువుల ఉత్పత్తికి ప్రాధాన్యం

ప్రభుత్వ విధానంపై అశోక్ మెహతా వివరణ

మద్రాసు, జూన్ 14 (పి.టి.ఐ)

వచ్చే నాలుగైదు సంవత్సరాలవరకు రసాయనిక ఎరువుల ఉత్పత్తికి అగ్రాధికప్రాధాన్యమిస్తున్నామని పెట్రోలియం రసాయనాలమంత్రి శ్రీ అశోక్ మెహతా పేడిక్కడ విలేకరుల గోష్ఠిలో చెప్పారు. ప్రభుత్వరంగం, ప్రైవేటు రంగాలలో 1500 కోట్ల పెట్టుబడి పెట్టాలనికనుక 350 కోట్ల విదేశీమారకద్రవ్యం అవసరమౌతుందని అంచనా వేసినట్టు ఆయన చెప్పారు.

గుజరాత్‌లో 175 కోట్ల పెట్టుబడితో మూడు ఎరువుఫ్యాక్టరీ ఏర్పాటు ప్రతిపాదనపై యీనెల 19వ తేదీన మంత్రివర్గ ఉపసంఘం ఒక నిర్ణయంపైకొంటుందని ఆయన చెప్పారు. వివాదాలవల్ల పైనా మంత్రివర్గ ఉపసంఘం ఒక నిర్ణయంపైకొనలేకపోయిన పక్షంలో యీ అంశాన్ని జూలై 2వ తేదీన జరిగే మంత్రివర్గం పరిశీలిస్తుందన ఆయన చెప్పారు.

ఈ పథకంపై ప్రణాళికాసంఘం నివేదిక సోమవారం తనకు అందినదని నివేదికను తాను పరిశీలిస్తున్నానని శ్రీ అశోక్ మెహతా చెప్పారు.

ఏజంట్లు కావలెను

మడీస్ టెక్స్‌టైల్ పాంట్స్, షర్టింగు అతుకమీషన్ వస్త్రములపైన ఏజంట్లు కావలెను. అతి చౌక ధరలకు, మన్నికకు, నమ్మకమైన రంగులకు, ఆధునాతనమైన నమూనాలకు ప్రాధాన్యతి నెందినవి. ఉచిత నమూనాల అడగండి:

SUDESH TEXTILE MILLS
LUDHIANA.

భగవాన్ సాయిబాబా పేరిట అనంతపురంలో మహిళాకళాశాల

అనంతపురం, జూన్ 14 (పి.టి.ఐ)

అనంతపురంలో ఏర్పాటు చేసే మహిళా కళాశాలకు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా మహిళా కళాశాల అని నామకరణం చేయాలని నిర్ణయించారు. ఈ కళాశాల వచ్చేనెల - శ్రీ సాయిబాబా 2లక్షలు విరాళమిచ్చారు.

భగవాన్ సాయిబాబా అధ్యక్షులుగా శ్రీ మేడసుబ్బయ్య కార్యదర్శిగా ఒక కమిటీ ఏర్పాటు చేస్తారు.

జూలై 15వ తేదీనుండి ఈ కళాశాల పని ప్రారంభిస్తుంది.

అధునాతనమైన
నన్ గ్లాసెస్
లైట్ లెన్స్‌స్
అందమైన ఫ్రేములకు

asha OPTICIANS
4-1-375, ABID ROAD.
NEAR DAS CAFE, HYD-1

తెలుపు ఆయింట్‌మెంట్
బి-టెక్స్
తామర, దురద, మరుపులకు
బి-టెక్స్



ప్రాంతీయ పరిశోధనా సంస్థ డైరెక్టర్, పి. యం. భార్గవ జీవకణాల మార్పిడి గురించి పరిశోధనలు జరుపుతున్న దృశ్యం.

నాగా విద్రోహులకు చైనాతో సంబంధాలు ఉన్నట్టు రుజువులు

కోహిమా జూన్ 14 (పి.టి.ఐ)

కోహిమా సమీపంలో గత శుక్రవారంనాడు అజ్ఞాతబాగాలతో జరిగిన భీకరపోరాటంలో భద్రతాదళాలుస్వాధీనం చేసుకున్న పత్రాలవల్ల నాగాలాండ్ ప్రభుత్వాన్ని కమ్యూనిస్టు చైనా సహాయంతో కూలద్రోయాలని కుట్ర జరిగినట్లు రుజువైనది

కమ్యూనిస్టు చైనాలో సైనికశిక్షణ పొందిన అజ్ఞాత నాగా విద్రోహులు, నాగాలాండ్‌లో పెక్కు రహస్య సైనిక శిక్షణకేంద్రాలు నిర్వహిస్తున్నారని, చైనానుండి దొంగరాటుగా సరఫరా అవుతున్న ఆయుధాలను వారు ఉపయోగిస్తున్నారని గత వారంలో దొరికిన సాక్ష్యాధారాల వల్ల గట్టిగా రుజువైనదని సైనిక అధికార ప్రతినిధి చెప్పారు.

నాగా విద్రోహుల నుండి పెక్కు ఆయుధాలు ఫొటోలు, డైరీలు, ఇంకా అనేక రహస్య పత్రాలు పట్టుబడాయి. కమ్యూనిస్టు చైనా కారిస్తున్న అజ్ఞాత నాగాలకు సహాయంచేస్తున్నదని దీనివల్ల రూఢి అయినది. దీనివల్ల నాగా విద్రోహుల చిత్తశుద్ధిని గూర్చి శాంతుల విరమణ గడువును వారు ఎందుకు వినియోగించుకుంటున్నారనే విషయంపైన తీవ్రమైన అనుమానాలు వస్తున్నాయని సైనికాధికారి ఒకరు చెప్పారు.

సైనికంగాను, దేశరక్షణ, భద్రతల దృష్ట్యాను చూస్తే చైనా ఆయుధాలు ఇంత భారీ ఎత్తున నాగాలాండ్‌లోకి ప్రవేశించడం అత్యంత తీవ్రమైన విషయమని పరిస్థితిని అంచనా వేసి సరియైన నిర్ణయంగైకొనవలసినబాధ్యత ఇక కేంద్ర ప్రభుత్వానిదేనని ఆయన చెప్పారు.

టాంకులను కూడా పేల్చివేయగల రాకెట్లు కూడా నాగా విద్రోహులవద్ద పట్టుబడ్డాయని, చైనా గుర్తులు గల ఆయుధాలన్నిటినీ కోహిమా పంపించమని ముఖ్యమంత్రి అంగామీ కూడా తనిఖీ చేసిన తరువాత ఈ ఆయుధాలు సైనిక ప్రధాన కేంద్రానికి పంపించామని ఆయన చెప్పారు.

బాలభవనాలు సమైక్యతా సాధనకు ఉత్తమ కేంద్రాలు

గవర్నర్ ఖండూభాయ్ దేశాయ్ ఉద్ఘాటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 14

గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ నేడు బాలభవన్ సందర్శించారు.

బాలలు జాతిసంపద, భావిపౌరులు కనుక నెహ్రూ వారిని అమితంగా ప్రేమించారని భవన్ సభ్యులకు ఆయన చెప్పారు.

బాలల సంక్షేమంమీద వారిమానసిక శారీరకాభివృద్ధిమీద దేశం అభివృద్ధి ఆధారపడి ఉంటుందని, ఇటువంటి భవనాలు బాలలను మంచి వాతావరణంలో పెంచడానికి, వారి దృక్పథం విశాలంగా రూపొందించడానికి తోడ్పడుతాయని శ్రీ ఖండూభాయ్ చెప్పారు.

అంతకుముందు ఆయనకు భవన్‌లోని వివిధ విభాగాలను చూపించారు. భవన్ డైరెక్టర్ శ్రీమతి కె. శారదాదేవి ఆయనకు స్వాగతం చెప్పారు భవన్ సంఘ సభ్యులను శ్రీమతి ఎ. శ్యామలాదేవి పరిచయంచేశారు.

"భవన్ పెంపొందుతూన్నవస్థ. దీనిని ప్రోత్సహించడం అవసరం. ఇటువంటి సంస్థలలో సమాజంలోని అన్ని స్థాయిలకు చెందిన కుటుంబాల పిల్లలూ చేరుతారు. అందువల్ల సమైక్యతా సాధనకు ఇది బాగా ఉపయోగిస్తుంది. బాలలు పెద్దవారికి ఎన్నోరకాల ఉపదేశాలు చేసారనే విషయం ప్రజలు గుర్తించాలి. ఈ సంస్థకు విజయం చేకూరుగాక" అని సందర్శకుల పుస్తకంలో ఆయన వ్రాశారు.

వ్యాపారసంస్థలు, కర్మాగారాల సిబ్బందికి కూడా బస్ పాసులు

వచ్చేనెలనుండి ఇవ్వాలని రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ నిర్ణయం

హైదరాబాద్, జూన్ 14

జంటనగరాలలోనూ, పరిసరాలలోనూ ఉన్న వ్యాపార సంస్థలు, కర్మాగారాలలో పనిచేసే ఉద్యోగులకుకూడా జూలై 1వ తేదీనుండి బస్‌పాసులుఇవ్వాలని రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ నిర్ణయించినది

యజమానులు ఇచ్చే సర్టిఫికెట్లతో పాటు దరఖాస్తులు జాబులు చేసినవారికి ఈ పాసులు ఇస్తారు. సనత్‌నగర్, వాంబే, సికిందరాబాద్, రాణిగంజ్, చార్‌మినార్, సికిందరాబాద్ స్టేషన్‌లలో ఈ పాసులు ప్రతినెలా 1వ తేదీ నుండి మూడవ తేదీవరకు జారీ చేస్తారు.

అదివారాలు మినహా నెల మొత్తానికి వర్తితిరోజూ రాసుకోకుండా చార్జీలు పూర్తిగా చెల్లించినవారికే ఈ పాసులు ఇస్తారు. ప్రతినెలా మూడవ తేదీలోపల వాటిని పునరుద్ధరించుకోవాలి.

కొత్తగా పాసుతీసుకోవేముందు పదిరూపాయలు ధరావతు చెల్లించాలి.

నిర్ణీతకాల దాటినతరువాతమూడు రోజులలోగా పునరుద్ధరించుకోకపోయినా, నిర్ణీత మార్గాలలో గాక ఇతర మార్గాలలోప్రయాణంచేసినపాసుదుర్వినియోగం చేసినా, పునరుద్ధరణ అవసరం లేకపోతే పాసుగడువు ముగిసేలోపల పాసును రవాణా సంస్థకు తిరిగి ఇవ్వక పోయినా పాసులు రద్దుచేస్తారు.

ధరావతులు వర్తితినెల 1 నుండి 8వ తేదీల మధ్యనే తిరిగి ఇస్తారు. ఒకరి పాసును మరొకరు వాడుకోవడానికి వీలుండదు. పాసులు పోగొట్టుకొన్నవారికి నకలు పాసుగాని, ధరావతుగాని మిగిలిన ప్రయాణం చార్జీలుగానిఇవ్వరు.

ఇంకా వివరాలు తెలుసుకోదలచిన వారు నగర బస్సుల సమాచారకేంద్రంనుగాని, సికిందర్నీలోని సమాచార కేంద్రంనుగాని సంప్రదించవచ్చును.

మూడు నిషిద్ధ విద్యార్థుల సంస్థల కార్యాలయాలపై పారిస్ పోలీసుల దాడి

పారిస్, జూన్ 14 (ఎ.ఎఫ్.పి)

బుధవారం రాత్రి నిషేధించిన మూడు తీవ్రవాద వామపక్ష పార్టీల పారిస్ కార్యాలయాలపై పోలీసులు నేడు దాడిచేశారు, ఆ పార్టీలు దాని యెల్ కోస్ బండీ నాయకత్వంలోనున్న 22వ మార్చి ఉద్యమం, పెకింగ్ అనుకూల వామపక్షమైన మార్క్సిస్టు - లెనినిస్టు కమ్యూనిస్టు యువత, ట్రాట్‌స్కీయిస్టులైన యువ కమ్యూనిస్టు విప్లవవాదుల పార్టీలు,

పెక్కు మంది డిటెక్టివ్‌లు, నేర పరిశోధకశాఖ అధికారులు, పోలీసు కమిషనర్లు కాగితాలు వేసియున్న ఈ కార్యాలయాలపై దాడిచేసి, కాగితాలు తయారుచేసే వారి సహాయంతో తెరచి, పెక్కు పత్రాలను స్వాధీనం చేసుకొన్నారు, ఈ సందర్భంగా ఇతర సంఘటన లేవీ జరగలేదు, అరెస్టులు కూడా జరగలేదు.

మధ్యఫ్రాన్సులోని మూలిలో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్న మాజీ జనరల్ రావూల్ సలాంఉన్న ప్రత్యేక జైలుచుట్టు జర్నలిస్టులు గుమికూడారు, ఆయనను విడుదల చేయమన్నారని వార్తా వదంతులు ప్రచారమైనాయి.

అల్జీరియా సమస్య పరిష్కారానికి ప్రెసిడెంట్ డిగాల్ చేసిన ప్రయత్నాలు కొనసాగకుండా చేయడానికై ఏడు సంవత్సరాల క్రితం సలాం లేవదీసిన సైనిక తిరుగుబాటు విఫలమైంది.

మితవాదహింసావాదసంస్థ ఓ.ఎ.ఎస్. అనేక మాసాలపాటు నాయకత్వం వహించిన సలాంను పట్టుకొని యావజ్జీవ కారాగార శిక్ష విధించారు.

తిరుగుబాటు చేసిన మరొక అధికారి మాజీ కర్నల్ చార్ల్స్ లెషెరాయ్ నిన్న స్పెయిన్ నుండి పారిస్‌కు తిరిగివచ్చారు. 1961లో ఆయన పరోక్షంలో శిక్షయనకు మరణశిక్ష విధించారు. ఆయనకు కారాగారశిక్ష విధించారు.

మాజీప్రధాని, ఓ.ఎ.ఎస్. రాజకీయ నాయకుడు జార్జిబిదాల్ గత వారాంతంలో పారిస్‌కు తిరిగివచ్చారు. ఆయన స్వయంగా అధికారులకు లొంగిపోయారు. ఆయనకుగూడా స్వేచ్ఛ ప్రదానం చేశారు.

బిదాల్‌కోసం పోలీసులు 1962 నుండి గాలిస్తున్నారు, ఆయన గత ఆరు సంవత్సరాలనుండి విదేశాలలో తలదాచుకొంటున్నారు.

"ప్రభుత్వానికి విజయం" —

హింసాకాండకు, దౌర్జన్యానికిపూనుకొన్న విద్యార్థులపట్ల ప్రభుత్వం "సహనంతోనూ, దృఢంగానూ" వ్యవహరించడంవల్ల ప్రభుత్వానికి విజయం లభించినదని, తీవ్రవాదులను ఇప్పుడు విద్యార్థులలోనూ, ప్రజలలోనూ అత్యధిక సంఖ్యాకులు వ్యతిరేకిస్తున్నారని ఫ్రాన్సు ప్రధాని జార్జిపాంపిడూ నేడు అన్నారు

విద్యావ్యవస్థనుఆమూలాగ్రంపంక్తిస్తామని ఆయన హామీ ఇచ్చారు. హింసాకాండను రెచ్చగొట్టడానికి ప్రయత్నించిన మితవాద తీవ్రవాదులను కూడా "అశక్తులను" చేస్తామని ఆయన హెచ్చరించారు.

విదేశీయుల బహిష్కరణ

ఇటీవల విద్యార్థులు, కార్మికులు జరిపిన సమ్మెలు, ప్రదర్శనలలో సంబంధంగల విదేశీయులను. ఫ్రాన్సు నుండి బహిష్కరించామని దేశీయాంగ శాఖ నేడు ప్రకటించినది.

34 మందిని అరెస్టుచేసి, లియోప్రాంతంనుండి వెడల గొట్టామని. వారిలో 12 మంది నైజీరియన్లు, ఒక బెల్జియన్, ఇద్దరు ట్యునీసియన్లు, ఒక ఇజ్రాయెలీ దేశస్థుడు ఉన్నారని ఈ శాఖ ప్రకటించినది.

రష్యాతో పాకిస్తాన్ చెలిమి చేస్తున్నందుకు పెకింగ్ ఆవేదన

న్యూఢిల్లీ, జూన్ 14 (పి.టి.ఐ)

పాకిస్తాన్ సోవియట్ యూనియన్‌తో సాన్నిహిత్యంపాదించడానికి ఎంతగా ప్రయత్నిస్తున్నప్పటికీ అదే గముకు జరిగితే పాకిస్తాన్ తన గుప్పిట్లోంచి జారిపోగలదనే భయంతో చైనా-పాక్-రష్యాల మధ్య సామరస్యం పెంచడానికి ప్రయత్నిస్తున్నది.

పాకిస్తాన్ రష్యాలమధ్య సామరస్యం పెంచడానికి చైనా మరొక్కడిమండో ప్రయత్నిస్తున్నదని శాంతి. పాకిస్తాన్‌లోనే ఈ ప్రచారాన్ని సాగిస్తున్నది రావల్పిండిలోని చైనా రాయబార కార్యాలయం మే 6న ప్రకటనలో వెలువరుస్తూ సోవియట్ ప్రధాని చిత్తశుద్ధి సంశయాస్పదం జాగ్రత్త అని పాకిస్తానీయులు హెచ్చరించింది. తాష్కెంట్ ఒడంబడిక జరిగిన వాటినుండి భారత-పాకిస్తాన్ల మధ్య రాజీ కుదుర్చడానికి సోవియట్ యూనియన్ కృషి చేసిందని చైనా ప్రశ్నించింది.

చైనా వెలువరించిన ఈప్రకటనను అన్ని పత్రికలకు, జర్నలిస్టులకు, రాజకీయ నాయకులకు, విద్యుల పొరులకు పంపించారు.

భారత - పాకిస్తాన్ల మధ్య ఉద్రిక్తత తగ్గాలని సోవియట్ మాటకు మాత్రమే రష్యా చెప్తున్నదిగాని వాస్తవానికి ఇండియాకు అన్ని విధాల ఆయుధ సహాయం చేస్తూనే ఉన్నదని చైనా ఆ ప్రకటనలో పేర్కొన్నది.

ఇంతకుముందు చైనా తన ప్రచారాన్ని చైనా భూభాగంనుండి సాగించేది. కాని ఈసారి స్పష్టంగా చిలికలు తీసుకు రావాలనే ఉద్దేశంతో పాకిస్తాన్‌లోనే ప్రచారాన్ని ప్రారంభించింది.

పాకిస్తాన్ ప్రభుత్వం చైనా రాయబార కార్యాలయాన్ని ఈప్రకటన జారీ చేసినందుకు ఇంకా మందలించలేదు.

సోవియట్ రివిజనిస్టు ముఠా ఇటీవల భారత-పాక్ సంబంధాలను మెరుగుపరుస్తున్నట్టు నటిస్తూ ఒక కుట్ర పన్నిందని చివరకు అటు భారతదేశ ప్రజలకూ ఇటు పాకిస్తాన్ ప్రజలకూ మసిపూసి మారేడుకాయను చేయడం రష్యా అభిమతమని చైనా ప్రకటించింది.

ఇండియా 1965 సంవత్సరపు సాయుధ ఘర్షణలో అమెరికా ఇచ్చిన ఆయుధాలనే గాక రష్యా ఇచ్చిన ఆయుధాలనుకూడా ఉపయోగించుకున్నదని చైనా ప్రకటించింది.

అమెరికా ఇండియాకు ఆయుధ సరఫరాను నిలిపివేసినట్టు నటించినప్పటికీ సోవియట్ రివిజనిస్టులు ఇండియాకు ఆయుధాలను బాహాటంగాఅందజేస్తూనే ఉన్నారని చైనా ఆ ప్రకటనలో పేర్కొన్నది

తాష్కెంట్ ఒడంబడికపై సంతకాలు చేసిన నిరా ఆరకముందే రష్యా ఇండియా నౌకాదళాన్ని విమానదళాన్ని శక్తివంతం చేయడానికి అవసర సహాయం చేసిందని కూడా ఆ ప్రకటనలో ఉంది.

హిందూ మహాసముద్రంలో బ్రిటిష్ సామ్రాజ్య శక్తిని ప్రత్యామ్నాయ శక్తి నిలువరించగలమని భారత అభివృద్ధి నిరోధకులు "సిగ్నమాలి" ప్రకటన చేశారని అందుకు సోవియట్ బలమే కారణమని, తర్వాతా ఆగ్నేయాసియా రాజ్యాలకు ప్రమాదం వాటిల్లిందని చైనా తన అక్కసును వెలిబుచ్చింది.

1965 సంవత్సరంలో లాహోర్ ప్రజలు యుద్ధంవల్ల కలిగే అనర్థాన్ని గమనించారని కొసిగిన ఇటీవలి వర్గాటనలో లాహోర్‌లో ప్రసంగించారని ఇది లాహోర్ ప్రజల యుద్ధ వ్యతిరేకతన ప్రకటన ఎలా అవుతుందని చైనా ప్రశ్నించింది.

అమెరికా సామ్రాజ్యవాద, రష్యా రివిజనిస్టుల బలంతో శక్తివంతంగా తయారైన ఇండియాను చూసి కొరిన్ పాకిస్తాన్ బెదరించి ఇండియాకు లొంగిపోవడమే మంచిదైనట్లు చెప్పుకు చెప్పారని చైనా ప్రకటనలో పేర్కొన్నది.

తుది వేలం

ఆబిడ్ రోడ్ లో కింగ్ సర్కిల్ హోటల్ వద్ద, దక్కన్ స్టూడియో అద్దెకువుంటున్న విశాలమైనమల్టీవెం: 5-8-650 ప్రకారం 15-5-68 శనివారం ఉదయం 11-00 గంటలకు తుదివేలం వేయబడును.

వేలం నిపుణులు
అప్‌కాస్ ఆక్షనీర్స్
కాచాదరి, గోషామహాల్ రోడ్
హైదరాబాద్: ఫోన్: 46511
(KHAN & SONS)

హైద్రాబాద్ మ్యునిసిపల్ కార్పొరేషన్
సెక్రటరీవారి కార్యాలయం
తేది: 1968 జూన్ 18

4-5-1968వ తేది 27వ నెంబరు ఎజండా, 10-5-1968వ తేది 29వ నెంబరు ఎజండాల కంటిన్యుయేషన్‌గా, వాయిదా పడిన హైదరాబాద్ మ్యునిసిపల్ కార్పొరేషన్ సమావేశము సోమవారం 1968 జూన్ 17వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు చార్మినార్ సభా లోని కార్పొరేషన్ హాలులో అన్నులను తిరిగి లెక్కించే పనికి సంబంధించి ఉత్పన్నమవుతున్న సమస్యలను పరిశీలించడానికి జరుగుతుంది.

గౌ: మేయరు ఆదేశానుసారం
(సం) సెక్రటరీ, ఎమ్ సి.హెచ్

పంచాయతీసమితికార్యాలయము
దేవరకొండ జిల్లా నల్లగొండ

టెండరు ప్రకటన

ప్రభుత్వ బాలుర మరియు బాలికల హాస్టల్లు దేవరకొండలో (380) మంది విద్యార్థులకు దాదాపు నెల ఒక్కంటికి రు: 4500- విలువ గల నిత్యావసర ఆహార సరుకులను, కూరగాయలను, వంట సరుకులను మరియు ఇతర అవసరమైన సరుకులను సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు ఇదుమూలముగా కోరబడుచున్నవి. ఇట్టి టెండర్లు 25-6-1968 సాయంత్రం గం: 3-00 వరకుతీసుకొనబడి. అదేరోజుసాయంత్రం గం 4-30లకు పంచాయతీసమితికార్యాలయములో ఈ క్రింద సంతకము చేసిన వారిచేగాని, లేక వారి అనుమతిపొందిన ప్రతినిధిచే గాని అట్టి సమయములోగల టెండరుదారుల సమక్షమున తెరువబడును.

టెండరు షెడ్యూల్సు, మరియు ఇతర నిబంధనలు, ప్రభుత్వకార్యాలయములు పనిచేయు వేళలలోరు 5- ఐదు మాత్రమే చెల్లించి పంచాయతీ సమితి కార్యాలయము నుండి తేది 20-6-68 లోగా పొందవచ్చును.

సం॥ మానిక్
మండలాభివృద్ధి అధికారి
పంచాయతీసమితి కార్యాలయము
దేవరకొండ

ధర్మపురం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు సివిల్ పనులు
టెండర్ నోటీస్ నెం: టిడి/38/68

తిరుగులేని తేదీ: 31-7-68 మధ్యాహ్నం 3-00 గంటలు.

సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణం కలుపుకొని ఎలివేషన్ + 720 వద్ద లెఫ్ట్ బ్యాంక్ పైన రెండు సిమెంట్ సీలింగ్‌కు, ఎలివేషన్ + 640 వద్ద రైట్ బ్యాంక్ పైన నర్సరీ పరిధిలో సిమెంట్ రవాణాకార్యాల్లపనికి, మూవరింగ్ షెడ్ ఇంజినీర్, మోటారుతో పర్కిల్ శ్రీ కైలాం ప్రాజెక్టు కాలనీ, కర్నూల్ జిల్లా ఆంధ్రప్రదేశ్ వారికి సీలు టెండరు కోరబడుచున్నది. టెండర్లు అదే రోజు సాయంత్రం 4-00 గంటలకు తెరుచుకొని. టెండర్ షెడ్యూల్స్ ఇతర కార్యాలు ఆఫీసు పనివేళల్లో కార్యాలయం నుండి17-6-68నుండి 31-7-68 మధ్యాహ్నం 1-00 గంట వరకు. ప్రతి సెట్టుకు రు. 10-30 లు (పది రూపాయల. గుప్పెడి పైసలు) డిమాండ్ డ్రాఫ్టు ద్వారా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో. పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్, శ్రీశైలం ప్రాజెక్టు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శ్రీశైలం ప్రాజెక్టు టౌన్‌షిప్ వారి పేర చెల్లించి పొందవచ్చును టెండర్ షెడ్యూల్ ఖరీదును టెండర్ షెడ్యూల్స్ పరపరా చేయనియెడల లేదా టెండర్ పిలుపు రద్దుపరచిన పక్షంలో తప్ప వేరే పరిస్థితులో యీ పైకం తిరిగి చెల్లించరు.



శ్రీనివాసనగర్, లక్ష్మీపురంలను విజయవంతంగా రూపొందించిన తర్వాత
ప్రీ అలిమాన పాత్ర మైన
ల్యాండ్-సైట్స్ (రిజిస్టర్డ్)
హోటల్ ద్వారకా వెనుకవైపు గేటు ఎదుట, లక్డికాపూల్, హైదరాబాద్, ఫోన్: 36755
కాచాయణగూడ బ్రాంచి ఆఫీసు: 3-4-683/7, గాంధీబొమ్మవద్ద, లేక మ్యా అజంతా కూల్ డ్రింక్స్- ఫోన్: 37949
సికిందరాబాద్ బ్రాంచి ఆఫీసు: కేరాఫ్ శ్రీ హారిస్ ఏజన్సీస్, 241 బరీడపటలం, జేమ్స్‌స్ట్రీట్ గాంధీబొమ్మవద్ద, మహాత్మాగాంధీ రోడ్, ఫోన్: 72729
ఇప్పుడు మరో రెండు కాలనీలలో అమ్మకానికి వున్న ప్లాట్లను ప్రకటిస్తున్నారు

భారతపురి
110 అడుగుల రాష్ట్రీయ రహదారి మీద
* వరంగల్ రోడ్, మటకేశర్‌కు వెళ్లే దారిలో ఉప్పల్ వద్ద
* ఈ కాలనీవద్ద ఆర్. టి. సి. స్టేజి వున్నది
* పోస్టల్ ఆఫీస్ కాలనీ ప్రక్కన
* వరంగల్‌కు వెళ్లే 110 అడుగుల రాష్ట్రీ హైరోడ్ ప్రక్కన
* విద్యుచ్ఛక్తి, టెలిఫోన్ సౌకర్యాలతో అత్యంత అధికంగా జనాభా వుండేచోటులో వున్నది
* పాఠశాలలు వైద్యశాలలు ప్రసూతి వైద్యదవుఖానాలు
* పాలిటెక్నిక్ కాలేజి ముఖ్యపరిశ్రమలు సమీపంలోనే వున్నాయి
* మార్కెట్ సరుకాయాలు దగ్గరలోనే వున్నాయి
* రేట్లు: చ. గ. రు 8/- అపైన వాయిదాల పద్ధతిలో చ. గ. కి రు. 0-20 అదనం

తిరుమలానగర్
66 అడుగుల జిల్లా పరిషత్ రోడ్డు మీద
* ఘటకేశర్‌కు వెళ్లే దారిలో చర్లపల్లి రైల్వే స్టేషన్ వద్ద
* చర్లపల్లి రైల్వేస్టేషన్ తూర్పుదిక్కున వున్న బాటర్ సిగ్నల్ సమీపంలో టెలిఫోన్, విద్యుచ్ఛక్తి సదుపాయాలతో వున్నది
* 66 అడుగుల జిల్లాపరిషత్తు రోడ్డు ప్రక్కనే వుండి రిసెర్వ్ లేఔట్‌లకు, కార్ షెడ్ ఇంక్వైనకు మౌలాలి, వరంగల్ రోడ్లకు కలుపుతుంది
* 17 అడుగుల లోతున బావి పడుతుంది. 100 గజాల పరిధిలోవిద్యుచ్ఛక్తి, ఆలయం వున్నాయి మలిచిన రాతితో వెంకటేశ్వరస్వామి వారి ఆలయానికి, బావికి, పాఠశాలకు డిస్పెన్సరీకి ఈ కాలనీలో ప్లాట్లు నిర్మించబడినవి
* కన్స్ట్రక్షన్ రోడ్లులో ఆటోమిక్ ఎనర్జీ ప్లాంట్, హిందుస్థాన్ కేబుల్స్ ఫ్యాక్టరీ దగ్గరవుకాయి అందమైన కాలనీలకు ఆనుకునివుంది ఇరువైపుల గ్రామాలు వున్నాయి. ఒకవైపున 66 అడుగుల జిల్లాపరిషత్తు రోడ్డు మరోవైపున రెండుమార్గం వున్నాయి.
* చర్లపల్లి, రామపల్లి గ్రామాల మధ్య మెయిన్ రోడ్డు ప్రక్కన వున్న కాలనీ ఇదొక్కటే
* స్థానిక రైళ్లు, సిటీ బస్సులు సికిందరాబాద్ రైల్వేస్టేషన్ నుంచి ఘటకేశ్వర్ వరకు చర్లపల్లి రైల్వేస్టేషన్ మీదుగా ఎప్పుడు కలపబడవచ్చును
* రేట్లు: చ. గ. రు. 2-40 నుంచి వాయిదాల మీదనయితే చ. గ కి 0-20 అదనం

ఒకేసారి కొన్నటయితే 10% డిస్కౌంటు 25-6-68 వరకు ఇవ్వబడును

హైదరాబాదులో మెట్రోపాలిటన్ తల్లా ఏర్పాటుతేయాలనే ఉద్దేశ్యం ఉన్నందువలన రెండు కాలనీలుకూడా గట్టిగా నేలను. చదునైన నేలకు కలిగి 40 మొదలు 80 అడుగుల రోడ్లతో అత్యంత సౌకర్యవంతమైన నివాస స్థానాలు భాగాలు

ఒక ప్లాటుకు బుక్ చేసుకోవాలంటే రు. 101/- ముందు చెల్లించి మిగిలినది వాయిదాలపై ఇవ్వండి.

మీకు, మీకుటుంబ సభ్యులకోసం ఆదివారం 16-6-68న ఉదయం, సాయంత్రం ఉదయవాణా ఏర్పాటు లక్డికాపూల్, ద్వారకాహోటల్ వెనుకవైపు గేటు ఎదుటనుంచి ఉ. 9-00 గంటలకు, 3-30 గంటలకు దిగువ మార్గాలమీదుగా నేయబడినవి.

1.	కాచాయణగూడా బ్రాంచ్, గాంధీబొమ్మ లేక అజంతా కూల్ డ్రింక్స్	ఉ. 9-30	మ. 3-45
2.	సికిందరాబాద్ బ్రాంచ్ ఆఫీసు, గాంధీబొమ్మవద్ద, జేమ్స్‌స్ట్రీట్	10-00	4-00
3.	ఆర్. ఎమ్. ఎస్. ఆఫీసు, సికిందరాబాద్ రైల్వేస్టేషన్	10-15	4-15

1. ఉచిత రవాణాకోసం రిజర్వేషన్ చేసుకోదలచినవారు ముందుగా స్వయంగా కలవండి. లేదా 36755 లేదా 37949 72729 నెంబరు ఫోనుతో సంప్రదించండి.

లోట వెంకటరత్నం నాయుడు
మేనేజింగ్ పార్టనర్

(IZRA)

పంజాబ్ పార్టీ నాయకుని మార్పులని కాంగ్రెస్ సభ్యుల ప్రయత్నం

చండీగఢ్, జూన్ 14 (పి.టి.ఐ)

శ్రీ గ్యాన్‌సింగ్ రాడెవాలాను కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వం నుండి తొలగించడానికి అనుమతి కాలని 28 మంది పంజాబ్ కాంగ్రెస్ శాసన సభ్యులుకాంగ్రెస్ అధ్యక్షుడినికోరారు. పంజాబ్ కాంగ్రెస్ శాసనసభ్యులు 48 మంది ఉన్నారు.

కాంగ్రెస్ ప్రెసిడెంట్‌కు ఈ విషయంలో తాము ఒక లేఖ వ్రాసినట్టు వారి ప్రతినిధి చెప్పారు.

లత్మణ్‌సింగ్ గిల్ మంత్రివర్గాన్ని బలపరచరాదన్న వైఖరిని 38 కాంగ్రెస్ శాసనసభ్యులు వ్యతిరేకించారు,

పారిశ్రామిక వివాదం కోర్టుకు సమర్పణ

హైదరాబాద్, జూన్ 14

విజయవాడలోని ఇండస్ట్రియల్ ఇంజినీర్స్ పనివారలకూ, మేనేజిమెంటుకూమధ్య పర్వడిన పారిశ్రామిక వివాదాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిష్కారార్థం గుంటూరులోని కార్మిక న్యాయస్థానానికి నివేదించింది.

ఎన్.జి.వోల సభ

(1వ పేజీ తరువాయి)

"విగుదేటు" అని శ్రీ రాజు అన్నారు

తెలంగాణా అభివృద్ధికి అధిక ప్రాముఖ్యం

ఇతర అన్ని విషయాలకంటే తెలంగాణా అభివృద్ధికి అధిక ప్రాముఖ్యం ఇవ్వడం అవసరమని చెబుతూ, సర్దార్ జిల్లాలలో అదనంగా ఉన్న వ్యవసాయ సంపదను తెలంగాణా అభివృద్ధికి వినియోగించుకొంటే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.

మహాసభ సందర్భంగా ప్రచురించిన ప్రత్యేక సంచికను కమ్యూనికేషన్లశాఖ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ఆవిష్కరించారు.

మారిషస్‌కు తమిళ అధ్యాపకులు

మద్రాసు, జూన్ 14 (యు ఎన్ ఐ)

మద్రాసు సమాచారశాఖ మంత్రి శ్రీమతి సత్యవాణిముత్తు మారిషస్‌లో ఎనిమిది రోజులపాటు పర్యటించి తిరిగి వచ్చారు.

ప్రపంచ సమస్యల పట్ల భారత, యుగోస్లావియా వైఖరుల సాన్నిహిత్యం

బ్రియోని చర్చల అనంతరం రాష్ట్రపతి జాకిర్ హుసేన్, ప్రెసిడెంట్ టిటోల ప్రకటన

బెల్గ్రేడ్ జూన్ 14 (రాయిటర్)

రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ బ్రియోనిలో ప్రెసిడెంట్ టిటోతో నిన్న చర్చలు కొనసాగించారని ఇక్కడకు అందిన వార్తలు తెలియ చేస్తున్నాయి.

చర్చలుముగిసిన అనంతరం రాజ్యాధినేత లిద్దరూ విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ తాము ఏ ఏ విషయాలపై చర్చలు సాగించినదీ తెలిపారు.

యుగోస్లావియాలో ఆర్థిక సమస్యలు ఎలా పరిష్కరించుకొంటున్నదీ భారత దేశ అధ్యక్షునికి తాను వివరించానని ప్రెసిడెంట్ టిటో చెప్పారు. డాక్టర్ హుసేన్ భారత దేశంలో అంతరంగిక పరిస్థితులను తెలిపి సమస్యల పరిష్కారానికి అనుసరిస్తున్న మార్గాన్ని వివరించారని యుగోస్లావియా అధ్యక్షుడు చెప్పారు.

డాక్టర్ జాకిర్ హుసేన్, ప్రెసిడెంటు టిటో చర్చలలో అంతర్జాతీయ సమస్యలు ప్రముఖ స్థానం ఆక్రమించాయి. ప్రపంచంలో ఉద్రిక్త పరిస్థితులు అందోళన కలిగిస్తూ ఉన్నాయనీ, అలీనరాజ్యాలు తమ కార్యక్రమాలపాలనను విస్తృతంచేసి, 1969లో అలీన రాజ్యాల ముఖ్యోద్దేశాలు సఫలమవ్వాలంటే కొనసాగించాలనీ వారిద్దరు తీర్మానించారు.

భారత, యుగోస్లావియాల మధ్య అనేక విషయాలలో సామ్యం కలదనీ, అంతర్జాతీయసమస్యలపై వానిపరస్పరం అనుకూలాయకమైన సమస్యలపై వాని ఇరుదేశాల అభిప్రాయాలు ఒకటేనని, రేపటి రోజు వన్నిహితంగా ఉన్నాయని ప్రెసిడెంట్ టిటో చెప్పారు

యుగోస్లావియా అధ్యక్షుని ప్రకటనతో డాక్టర్ జాకిర్ హుసేన్ ఏకీభవిస్తూ, ప్రెసిడెంట్ టిటోతోను ఆయన సహచరులతోను వివిధ సమస్యలపై జరిపిన చర్చలద్వారా అనేక విషయాలు తెలుసుకున్నామని అన్నారు. ఈ చర్చలకు భారతదేశం ప్రయోజనాల దృష్ట్యా ప్రాముఖ్యంకలదని చెప్పారు.

టిటో–నెహ్రూల మైత్రితో భారత యుగోస్లావియాల మధ్య సంబంధాలకు అంకురార్పణ వర్షించినదనీ, ఇరుదేశాల మధ్య సంబంధాలు క్రమంగా అభివృద్ధిచెంది దృఢతరమైనవాయనీ ఇరుదేశాలమధ్య మైత్రిని గురించి తొలి రోజులలో తానుచిన్నడమేకాని, యుగోస్లావియాలో ప్రతి ఒక్క బాలబాలికా కూడా భారతదేశాన్ని మిత్రదేశంగా భావిస్తున్నారనే సంగతి తనకు ఇంతవరకు తెలియదని రాష్ట్రపతి వివరించారు.

మిత్రదేశాల రాజ్యాధినేతలపర్యటన ఫలితంగా ప్రపంచదేశాలమధ్య పరస్పర అవగాహన పెంపొందుతుందని డాక్టర్ జాకిర్ హుసేన్ యుగోస్లావియా పండర్శనకూడా అదేవిధమైన ఫలితాన్ని చేకూరుస్తుందనీ ప్రెసిడెంట్ టిటో ఆశాభావం ప్రకటించారు.

1969లో తటస్థ దేశాల శిఖరాగ్ర సమావేశం

బ్రియోని, జూన్ 14 పి.టి.ఐ

రాష్ట్రపతిడాక్టర్ జాకిర్ హుసేన్‌తో చర్చలు జరిపిన తర్వాత ప్రెసిడెంట్ టిటో ఒక ప్రకటనచేస్తూ ప్రపంచస్థితి ఆందోళన కరంగా ఉన్నందువల్ల తటస్థ రాజ్యాల ద్వితీయ శిఖరాగ్ర సమావేశం 1969లో ఏర్పాటు చేయాలన్న విషయంపై తాము ఉభయులం సమాలోచించామని అన్నారు.

టిటోకు స్వంత ప్రాముఖ్యతలు, ఉద్యానవనాలు కార్లాబాడున్న వాన్‌గార్డ్‌లో ఉభయదేశాల అధ్యక్షులు తమచర్చల అనంతరం పత్రికా విలేకరులను కలుసుకొన్నారు.

మనరాష్ట్రంలో వజ్ర సంపదగురించి నిపుణుల దర్యాప్తు

ఇండోర్, జూన్ 14 (పటిం)

ఆంధ్రప్రదేశ్‌లోని గోల్కొండ, కాగజ్‌నగర్ మొదలైన ప్రాంతాలలో వజ్రసంపదను అన్వేషించడానికి గాను కేంద్ర నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ భూగర్భశాస్త్ర నిపుణుల బృందాన్ని పంపించినది.

ప్రపంచ ప్రసిద్ధమైన కోహినూర్ వజ్రం లభించిన ప్రాంతంతో సహా వివిధ ప్రాంతాలను ఈ బృందం సందర్శిస్తుంది

గతవారం ఆంధ్రప్రదేశ్ చేరిన ఈ బృందానికి పన్నా మధ్యప్రదేశ్ వజ్రపు గనుల మేనేజరు శ్రీ చక్రవర్తి నాయకత్వం వహిస్తున్నట్టు ఎన్. ఎమ్. డి. సి. చైర్మన్ శ్రీ భగవాన్‌సింగ్ తెలియ చేసారు.

మనదేశంలో లభ్యమయ్యే వజ్రాల కోసం విదేశాలనుంది చాలా మంది అడిగారు. ఇజ్రాయిల్ నుంది మన వజ్రాలు కావాలని చాలామంది అడుగుతున్నారు.

కెన్యాలో బస్సు నదిలో పడి 34 మంది మృతి

కిసుమూ, (కెన్యా) జూన్ 14 (ఎ. పి)

నిన్న సాయంత్రం ఇక్కడికి సమీపంలో ఒక బస్సు నదిలో పడిపోయిన ప్రమాదం ఫలితంగా కనీసం 34 మందికి పైగా మరణించారు.

ఒక పెద్ద కొండ దిగువ భాగంగా ఈ ప్రమాదం సంభవించినది.

16వ తేదీన మాస్కోకు పార్లమెంటరీ ప్రతినిధివర్గ పయనం

న్యూఢిల్లీ, జూన్ 14 (పి.టి.ఐ)

స్పీకర్ శ్రీ నీలం సంజీవరెడ్డి నాయకత్వాన పదుగురు ప్రతినిధులతో కూడి ఒక పార్లమెంటరీ ప్రతినిధివర్గం ఈనెల 16వ తేదీన మాస్కో వెడతారు.

సుప్రీమ్ సోవియట్ ఆహ్వానంపై పార్లమెంటరీ ప్రతినిధివర్గం మాస్కోవెడుతున్నది.

పార్లమెంటరీ ప్రతినిధివర్గాల మన్నాన్నాన పర్యటనలవల్ల ఒకరిమనుభవాలను నుండి మరొకరు ఎన్నో విషయాలు నేర్చుకోవడానికి అవకాశం కలుగుతుందని శ్రీ సంజీవరెడ్డి "టాస్" విలేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలియచేశారు. కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీ, ఎస్ ఎస్. పి. జనసంఘ సభ్యులు ఈ ప్రతినిధివర్గంలో ఉన్నారు.

నాగా విద్రోహులకు చైనాతో సంబంధం

ఆయుధాలు పట్టుబడినట్టు నాగాలాండ్ ముఖ్యమంత్రి ప్రకటన

జూన్ 14 యు.ఎన్.ఐ

పట్టుబడిన నాగా విద్రోహులవద్ద లభించిన చైనా ఆయుధాలనుబట్టి విద్రోహులు చైనాతో సంబంధం పెట్టుకొన్న విషయం రుజువైనదని విదేశాల నుండి ఆయుధాలు తెస్తున్నవారిని నాగాలాండ్ ప్రభుత్వం సహించబోదని ముఖ్యమంత్రి టి.ఎన్.అంగామీ ప్రకటించారు.

నాగా అజ్ఞాతోద్యమవాదులు తమ తప్పుడు విధానాలవల్ల నాగాజాతి వినాశానికి దారితీయగలదని ఆయన అన్నారు.

పాకిస్తాన్ ఇంజనీర్లు ఫరాకా బ్యారేజి సందర్శనకు అనుమతి

న్యూఢిల్లీ, జూన్ 14 (పి టి ఐ)

ఈ నెల 20వ తేదీ నుండి 28వ తేదీలోగా ఫరాకా బ్యారేజి సందర్శించడానికి నిపుణులను పంపించవలసిందిగా మన ప్రభుత్వం పాకిస్తాన్‌కు మాలించినది.

తమ ఇంజనీర్లు ఫరాకా బ్యారేజి సందర్శించడానికి అనుమతించి వలసిందిగా పాకిస్తాన్ ప్రభుత్వమే లోగడ మన దేశాన్ని అభ్యర్థించినది.

అధికారుల స్థాయిలో పాకిస్తాన్ ఇటీవలముందు కూడా తూర్పు నదీజలాల పంపిణీ విషయంలో సహకార దృక్పథాన్ని అనుసరిస్తున్నదని ఆశాభావం తెలియ చేశారు ఇందుకు సమ్మతి చినది.

మాజీ మేయర్, వాణిజ్య పరిశ్రమల మండలుల ఆంధ్రప్రదేశ్ సమాఖ్య అధ్యక్షుడు అయిన శ్రీ బజార్వీలాల్ గుప్త పత్తర్ గట్టిలో విస్తృత వస్త్రాల విక్రయశాల "నీలం"కు ప్రారంభోత్సవం జరుపుతున్న దృశ్యం.

వచ్చే నెల నుండి వికారాబాద్ కాలేజి ప్రారంభం

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్నం, జూన్ 14

విశాఖపట్నంలో వైద్య కాలేజి భవనాలు నిర్మించదలచిన స్థలాన్ని ఉస్మానియా యూనివర్సిటీ పరిశీలక బృందం ఇటీవల సందర్శించినది.

డాక్టర్ యస్. వి. సుబ్బారావు నాయకత్వం వహించిన ఈ పరిశీలక బృందంలో వృక్షశాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ యం. ఆర్, సత్యేశ్వరావు సభ్యులు.

కాలేజి వ్యవస్థాపక సంఘ సభ్యుల సమావేశంలో ఈ బృందం నాయకుడు డాక్టర్ సుబ్బారావు ప్రసంగిస్తూ కాలేజీ స్థాపనకు విశాఖపట్నం అన్ని విధాలా అనువైన కేంద్రమని అన్నారు.

ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధికారులు హృదయ పూర్వకంగా సహకరిస్తారని ఆయన హామీ ఇచ్చారు.

అయితే వ్యవస్థాపక సంఘం వారు ప్రస్తుతం విశాఖపట్నం రూపంలో సేకరించిన లక్షా ఆరవై వేల రూపాయల మొత్తం కాలేజీ స్థాపనకు చాలదనీ కనీసం 3 లక్షల రూపాయలయినా అవసరమని చెయ్యాలని చెప్పారు.

జిల్లాకలెక్టరు శ్రీ శ్రవణకుమార్ ప్రసంగిస్తూ వచ్చేనెల మండే యే ఈ కాలేజీలో పి.యు.సి. తరగతులు ప్రారంభించాలని నిర్ణయించినట్టు వెల్లడించారు తేజరేటరిని వెలకొల్పడానికి ఒక భవనాన్ని, కళాశాల తరగతుల నిర్వహణకు మరో రెండు భవనాలు తాత్కాలికంగా సమకూర్చడానికి హైదరాబాద్ జిల్లాపరిషత్ అంగీకరించినదని ఆయన తెలియ చేసారు

హైదరాబాద్ జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ భోజరెడ్డి ప్రసంగిస్తూ ఈ కాలేజీకి ప్రభుత్వపరిగణ, పరీయం సంపాదించడానికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వాగ్దానంచేసారు

కాలేజి వ్యవస్థాపక సంఘ ప్రతినిధులు శ్రీయుతులు యస్. రెడ్డారెడ్డి, ముదా వీరమల్లప్ప, సి. విశ్వనాథం ప్రభృతులు యూనివర్సిటీ పరిశీలక బృందంతో కాలేజీ స్థాపనకు సంబంధించిన సమస్యలపై చర్చలు జరిపారు.

రొడీషియాపైఆంక్షల ఉత్తర్వు అమలు

లండన్, జూన్ 14

రొడీషియాపై సమగ్రమయిన ఆంక్షలను విధించే తీర్మానాన్ని భద్రతా మండలి ఏకగ్రీవంగా ఆమోదించిన తరువాత రెండు వారాలలో నే- ఆ తీర్మానాన్ని అమలు జరిపే యేర్పాట్లు బ్రిటిష్ ప్రభుత్వం ప్రారంభించినది

ఇప్పటి ఉత్తర్వులోని కొత్త నిబంధనలలో ఒకటి-రొడీషియా నుంచి లేదా రొడీషియాకు విమానాలను నడపరాదని నిషేధించుచున్నది, వాస్తవానికి బ్రిటిష్ విమానయాన సంస్థలవి రొడీషియాకు విమానాలను నడపడం లేదు

రొడీషియా పాసుపోర్టులను గుర్తించరాదంటున్నది మరొక కొత్త నిబంధన రొడీషియాకు పాసుపోర్టులుండే రొడీషియన్లు యునైటెడ్ కింగ్డమ్ పౌరసత్వం స్వీకరించితే తప్ప; లేదా ఇతర మానవతా కారణాలుంటే తప్ప బ్రిటన్‌లో ప్రవేశించరు వీలు ఉండదు

తమ దేశస్థులు రొడీషియాకు వలస వెళ్ళడాన్ని ప్రోత్సహించవద్దని మరొక నిబంధన ఐక్యరాజ్య సమితిలో భద్రత్వంగల రాజ్యాలన్నిటినీ కోరుచున్నది రొడీషియాకు వలస వెళ్ళడాన్ని ప్రోత్సహించి వాణిజ్య ప్రకటనలను ప్రచురించరాదు.

బాలల చిత్రాలను ప్రముఖ ఉద్యమంగా అభివృద్ధి పరచాలి

పరిశీలకసంఘం సిఫార్సు

న్యూఢిల్లీ జూన్ 14 (యు.ఎన్.ఐ)

రాజకీయ పార్టీల ప్రభావానికి లోనుకాక పూర్వమే బాలల మనస్సులో నిజమైన గొప్పతనం గురించి వైజ్ఞానిక అభిప్రాయం కలిగించే విధంగా ఫిల్మ్‌ల ద్వారా దేశవ్యాప్త ఉద్యమాన్ని చేపట్టాలని బాలల చిత్రాల విషయాలపై పరిశీలన జరిపిన సంఘం సిఫార్సు చేసింది

ప్రభుత్వ అధ్యక్షతలో ఏర్పాటైన బాలల ఫిల్మ్ సొసైటీ నిర్వహణకు దేశంలో బాలల ఫిల్మ్‌ల రంగ భవిష్యత్తు దృష్టితో ఆ సంఘం పరిశీలించినది. సంఘం నివేదిక కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖకు ఇటీవల సమర్పించారు

సంక్షేమ కార్యక్రమ నిధులలో బాలల చిత్రరంగాన్ని ప్రముఖ జాతీయోద్యమంగా అభివృద్ధి పరచడానికై బాలల చిత్రాల నిర్మాణం, సంపిటీ యంత్రాంగాలను మెరుగు పరచడానికి సంబంధించి ఆ సంఘం ముఖ్యమైన సూచనలు చేసినది

రాజకీయ పార్టీలు ఇతర సంస్థలు తమ స్వప్రయోజనాల సాధనకు మద్దతుగా పసి పిల్లలను ఆకర్షించడానికి యత్నించడం ద్వారా ముమ్మందు కలుగనున్న ముప్పును ప్రజాహితరంగంలోని ప్రముఖులు కాని, ఉన్నత పదవులలోఉన్న అధికారులు కాని గుర్తించడంలేదని ఆ నివేదికలో విమర్శించారు

బాలల ఫిల్మ్ సొసైటి ప్రతిసంవత్సరము అధమపక్షం 12 చిత్రాలు నిర్మించి దేశమంతటా వెలకొకసారి ఆ చిత్రాలను ప్రదర్శించడానికి చక్కని ఏర్పాట్లు చేయాలని సూచించారు.

నంబూద్రిపాద్‌కు 10 రోజుల విశ్రాంతి

త్రివేంద్రమ్, జూన్ 14 (యు యన్ ఐ)

కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ ఉదరవ్యాధికి వైద్య చికిత్స పొందడానికై పదిరోజులపాటు విశ్రాంతి తీసుకుంటారు.

సభలు సమావేశాలలో పాల్గొనరనీ, కార్యాలయానికి రారనీ, ముఖ్యమైన నిర్ణయాలు గైకొనవలసిన ఫైళ్ళను ఇంటికి తెప్పించుకొని పరిశీలిస్తారని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

చైనాలో సాంస్కృతిక విప్లవ వైఫల్యంపై రష్యా నిశిత విమర్శ

మాస్కో, జూన్ 14 (యు ఎన్.ఐ—ఎ.ఎన్.ఎస్.వి)

చైనాలో ఇటీవలి సాంస్కృతిక విప్లవం ఫలితాలు దిగ్భ్రమకరంగా ఉన్నవని విమర్శిస్తూ "ఆర్ గుబ్జోమ్" అనే సోవియట్ పత్రిక ఒక వ్యాసం ప్రకటించినది.

చైనాలోనిపార్టీని, ప్రజాస్వామికమైన అధికార యంత్రాంగాన్ని ధ్వంసం చేసారని సోవియట్ పత్రిక విమర్శించినది.

కనీసం మరో రెండు దశాబ్దాల వరకు చైనా గురించి అమెరికా భయపడవలసిన పనిలేదన్నంతగా (అమెరికన్ నిపుణుల అంచనాల ప్రకారం) చైనీస్ ఆర్థిక వ్యవస్థ దిగజారిపోయినదని ఈ పత్రిక అభివర్ణించినది

సైన్యంలో మిగిలిపోయిన కమ్యూనిస్టులెవరైనా వుంటే వారిని మావో సే-టుంగ్ ముఠావారు వలకు గురిచేస్తున్నదని కూడా ఈ వ్యాసంలో పేర్కొన్నారు.

200 మైళ్ల సొరంగం ద్వారా రైలు మార్గం

ప్రాగ్, జూన్ 14

చెకోస్లావాకియాకు సముద్ర తీరమంటూ లేకపోయినప్పటికీ దాని నావలు ఏడు సముద్రాలలోనూ ప్రయాణిస్తాయి. చెకోస్లావాకియా సముద్రయానంలో పాల్గొనగలదా? దీనికి ఇటీవల డాక్టర్ కారుల్ జ్లాకెర్ అనే ప్రఖ్యాత శాస్త్రవేత్త సమాధానమిచ్చారు. చెకోస్లావాకియా నుండి అడ్రియాటిక్ సముద్రానికి రైలుమార్గం చెయ్యడానికి కొత్త పథకాన్ని ఆయన తయారు చేశారు. దక్షిణ బొహేమియా నుండి ఇటాలియన్-యుగోస్లావ్ సరిహద్దు వద్ద అడ్రియాటిక్ సముద్రతీరానికి ఒక సొరంగాన్ని నిర్మించవచ్చునని ఆయన తెలియ చేశారు. ఈ సొరంగం సుమారు 220 మైళ్లు పొడవుంటుంది. అది సాంకేతికంగా, ఇంజినీరు మధ్యనల్ అడుగున సొరంగం నిర్మించడం కంటేకూడా కష్టమైనదే.

ఈ మార్గంగుండా రైలు గంటకు సుమారు 125 మైళ్ల వేగంతో అడ్రియాటిక్ సముద్రతీరానికి చేరడానికి రెండు గంటలుకూడా పట్టదు. దూర్యాలు పది దిగువ సొరంగం గుండా వెళ్తుంది రైలు. అలాగే అట్రో యుగోస్లావ్ సరిహద్దువద్ద కూడాను. ఈ రైలుమార్గం నిర్మాణానికి 200 కోట్ల డాలర్లు ఖర్చు కావచ్చును. చాలా కాలం పడుతుంది. ఈ నిర్మాణానికి అంతర్జాతీయ సహకారం అవసరం.

లూథర్ కింగ్‌ను హత్య చేసినవ్యక్తిని అమెరికా పంపడానికి ఏర్పాట్లు

బ్రిటిష్‌మంత్రి ఉత్తర్వులు

లండన్, జూన్ 14 (యుఎన్ఐ)

నీగ్రోనాయకుడు మార్టిన్ లూథర్ కింగ్‌ను హత్యచేసినట్టు అమెరికన్ అధికారులు అరోపిస్తున్న జేమ్స్ ఎరల్ రేను బ్రిటన్ నుండి అమెరికాకు పంపించివేసే విషయమై బ్రిటిష్ ప్రభుత్వాధికారులు అవసరమైన చర్యలు తీసుకొంటున్నారు.

పోస్టుపోర్టువారు రేను అమెరికాకు అప్పగింపజేసే విషయమై అవసరమైన విచారణ, తదితర ఏర్పాట్లు చెయ్యాలని హోంమంత్రి నిన్న ఆదేశించారు

ఆంధ్రా యూనివర్సిటీ ఎం.బి.బి.ఎస్. ఫలితాలు

HYDERABAD, June 14

The following is the provisional list of register numbers of successful candidates at the First MBBS Part II Organic Chemistry Examination held in May 1968.

Part II (Organic Chemistry)

156 57 59 60 62 63 64 65 66 69
70 71 72 73 74 75 76 77 78 80 81 82
83 84 85 86 87 87-A 88 89 90 91
92 93 94.
486 87 90 91 93 94 95 96 97 99.
500 02 03 04 05 06 07 08 09 10
11 12 13 14 16 17 18 19 20 22 23
24 25 26 27 28 29 30 31 32 33 35
36 37 38 39 41 42 43 44 45 46 48
51 52 53 54 55 56 57 58 59 62
63 65 66 67 69 71 72 73 74 76.
935 37 38 39 41 42 43 44 46 47
48 49 50 51 52 53 54 55 56 57 58
59 61 62 63 64 65 66 67 68 69 72
73 74 75 76 77 78 79 81 82 83 85
86 87 88 89 90 92 93 94 95 96 97
98 99.
1000 01 02 03 04 05 06 07 08 10-A
11 12 13 and 14.

The results of the candidates with Reg. Nos. 550 575 940 and 980 will be announced later.

B.Ed. (Home Science) exam: results

The following is the provision list of register numbers of successful candidates at the B.Ed. (Home Science) examination held in April 1968 by the Andhra Pradesh Agricultural University.

First Division: 1.
Second Division: 3 4 5 6 9 12 and 16.

The results of the candidates with register numbers 2 7 10 and 11 will be announced later.

లభించు చోట్లు:
హైదరాబాద్ బాలిజాన్ రేడియోస్ బ్యాంకు వీధి, చిమల్లి రేడియోస్, అబిడ్ రోడ్
సికిందరాబాద్: కర్నాటక్ మ్యూజిక్ హౌస్, ఆర్.పి.రోడ్
గుంటూరు: చాపి అండ్ కో, గాంధి పార్కు రోడ్ ఇంకను ఆంధ్రలో పలు ఊళ్లలో వున్న డీలర్ల వద్ద కూడా.

ఇంకాప్స్ అంటే
IMPCOPS
పరిశుద్ధమైన ఆయుర్వేద, సిద్ధ, యునాని మందు అనేది నిశ్చయము.
కొనుక్కు స్థలము: ది ఇండియన్ మెడికల్ ప్రొప్రైటరీస్, కో ఆపరేటివ్ ఫార్మసీ అండ్ స్టోర్స్ లిమిటెడ్ లాట్లిస్ క్రిస్ట్ రోడ్, అడయార్, మద్రాస్-20.
తయారు చేసేవారు: కాకినాడ పోస్టు, గుంటూరు డిస్ట్రిక్ట్, ఆంధ్రప్రదేశ్.
సేల్స్ డిపోలు: 20/320A, పెద్దిబొట్లవారి స్ట్రీట్, గవర్నర్‌పేట, విజయవాడ 2. ఫోన్. నం. 6285 ■ 19, మెట్ల హోటల్ బిల్డింగ్స్, సికందరాబాద్ రోడ్, హైదరాబాద్-27 ■ 27, కాపి విశ్వేశ్వరన్ కామర్స్ స్ట్రీట్, నల్లపాపేట, బెంగుళూరు-2. (మైసూర్ స్టేట్) ■ 4, కాక్ బర్న్ స్ట్రీట్, మద్రాస్ P.O. ■ 4/188, మౌంట్ రోడ్, మద్రాస్-2. ఫోన్ నం. 86520
ప్రముఖ మందుల వ్యాపారులవద్ద కూడ దొరకును.
ఈ సంవత్సరము ఇంకాప్స్‌యొక్క ఇరవై ఐదవ వార్షిక పేజ్

చార్మినార్
సిగరెట్లకు పెట్టెలోపల కాగితం

తెలివైనవారు
మోడెలా TERENE సూటింగులు
మరియు బట్టలనే ఎన్నుకొంటారు
మీరు మోడెలా బట్టలతో తయారైన దుస్తులను ధరిస్తే దర్జాగా కనపడతారు.
మోడెలా బట్టలతో స్త్రీలూ, పురుషులూ నిత్యావసరములకు మరియు ప్రత్యేక సమయములకు తగిన అన్ని రకముల దుస్తులనేకాక, సంవత్సరములో ఏ కాలమునకైనా తగిన దుస్తులను కూడ కుట్టించుకోవచ్చును. రంగు, డిజైను మరియు నేతలలో పాటలేని వాష్-ఎన్-వేర్ మోడెలా బట్టలు శోభకరంగా ఉంటాయి, చాలా కాలము నిల్వుతాయి. ముడతలు పడకుండా, రంగు వెలవకుండా ఉంటాయి.
మోడెలా సూటింగ్ రకములు
TERENE, TERENE/పూలు, TERENE/అపరైన నిల్కు
మరియు వస్త్రాలు పూలు సూటింగులు

modella
మోడెలా
మోడెలాగ్రామ్,
కాకినాడ, మహారాష్ట్ర

లేక ఆఖరు వారం

అంజలి

నేడు. రేపు 10-30 గంటలకు ఉదయం ఆట

రాముడు-భీముడు

ఎన్. టి. రామారావు, జమున, ఎస్. వి. రంగారావు, రాజనాల, రేలంగి

రేట్లు: 0-50, 1-00, 1-40, 1-80

17.6 68నుండి "దేవత" తెలుగు

అప్సర (లాల్‌దర్వాజ)

నేడు. రేపు ఉదయం 11-30ఆట

"వీలునామా"

జగ్గయ్య, కృష్ణకుమారి, పద్మనాభం, గీతాంజలి

నేడే చూడండి

శ్రీకలా మందిర్ వారి

పెద్దక్కయ్య

కృష్ణకుమారి, గుమ్మడి, వాణిశ్రీ, చంద్రమోహన్, హైదరాబాద్

జగత్ టాకీస్

(సైదాబాద్, హైదరాబాద్)

రోజూ 3ఆటలు: 2-45, 6-00, 9-15

టి. వో. లి

ఏ పరిస్థితుల్లో వున్నా యీ చిత్రాన్ని తప్పక చూడండి!

The BOULTING BROTHERS' Production

the family way

TECHNICOLOR

Produced and Directed by JOHN and ROY BOULTING

A WARNER BROS.-SEVEN ARTS RELEASE

వయోజనులకు మాత్రమే

నేడు మధ్యాహ్నం 1-30 కుమ్యాట్నీ

10వ సంవత్సర వారం

నేడే చూడండి!

శ్రీకళా మందిర్ వారి

అమాయకుడు

అజాతశత్రువు

సావిత్రి, రాజశ్రీ, రాజబాబు, ఉషారాణి

రోజూ 3 ఆటలు: 2-30, 6-00 9-30.

కాంప్లిమెంటరీలు రద్దు సేరవు

మలేరియావ్యాధి తిరిగి విజృంభించే ప్రమాదం

శక్తివంతమైన క్రిమిసంహారక ఔషధాల వినియోగానికి కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 14 (యు ఎస్ ఐ)

మలేరియా జాడ్యం దేశంలో తిరిగి విజృంభించి ప్రమాదం ఉన్నట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ అధికారులు భావిస్తున్నారు

ప్రజలలో మలేరియా నిరోధకశక్తి తగ్గిపోతున్న దువల్ల, క్రమతం ఉపయోగిస్తున్న క్రిమిసంహార ఔషధాలకు దోమలు అలవాటు పడుతున్నందువల్ల అధికారులకు పై సందేహం కలిగింది

క్రిమిసంహారౌషధాలకు అలవాటు పడిన దోమలలో ఈ ఔషధాలపట్ల నిరోధకశక్తి పెరిగినందున వాటిపై ఈ మందులు పనిచేయటం లేదు

మలేరియా నిర్మూలన పథకంక్రింద దేశవ్యాప్తంగా జరిగిన కార్యక్రమాల ఫలితం ఈవ్యాధి అదుపులోనికి వచ్చినట్లు భావిస్తూ వచ్చారు. అయితే మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, అస్సామ్‌లలో ఈపథకం అమలులోఉన్న ప్రాంతాల ప్రజలలో ఈవ్యాధి తిరుగ లెట్టినదని వార్తలు తెలిసినవి.

పైగా మహారాష్ట్ర, గుజరాత్‌లలో దోమలు క్రిమిసంహారక ఔషధాలకు అలవాటు పడినందువల్ల ఈ మందులు పని చేయడం లేదు ప్రస్తుతం 'డి డి టి' మి హెచ్. సి. అను క్రిమి సంహారక ఔషధాలను వాడుతున్నారు ఈ మందులు పని చేయడం లేదు కాబట్టి ఇంకా కొన్ని కిరిదైన శక్తివంతమైన "మలేథియన్" అను క్రిమిసంహారక ఔషధాన్ని ఇకముందు ఉపయోగించాలని కేంద్ర ఆరోగ్య శాఖ అధికారులు యోచిస్తున్నారు.

ఈ దశలో ఏమాత్రం అప్రమత్తంగా ఉన్నా, ఈ పథకాన్నంతా గంగలో కలిసిపోతుందని అధికారులు భయపడుతున్నారు

అమెరికా ప్రభుత్వం తోనూ, ప్రపంచ ఆరోగ్యసంస్థ నిపుణులతోనూ ఈ విషయం చర్చించి వారి సలహాలు పొందడానికై కేంద్ర ఆరోగ్యశాఖ అధికారు ఉన్న శాస్త్రజ్ఞులను పంపినది.

మలేరియా నిర్మూలనకై గత కొన్ని సంవత్సరాల పరిశ్రమ గా వ్యాధినయితే చాలా వరకు నిర్మూలించ గలిగారు కాని ఈ విధంగా నిర్మూలించిన తరువాత తిరిగి ఈవ్యాధి పోకకుండా నిరోధక చర్యలు కొనసాగించడానికి అవసరమైన సాధన సంపత్తి సౌకర్యాలు లేకపోయినందువల్ల ఈవ్యాధి తిరిగి విజృంభించే ప్రమాదం కల్పించినట్లు నిపుణులు భావిస్తున్నారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణకు దేశవ్యాప్తంగా కనీస సౌకర్యాలు సమకూర్చడం ఎంతైనా అవసరమనీ, ఇది లేని కారణంగా ఇంతవరకు సాధించిన లక్ష్యాలుకూడా నీరుగారిపోయే ప్రమాదంఉన్నదనే విషయాన్ని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ గుర్తించినది.

ఇదివరకే ఈ పథకం అమలుచేసి లక్ష్యాలు సాధించిన ప్రాంతాలతో తిరిగి ప్రారంభించే క్రిమి నిర్మూలన కార్యక్రమం అమలులో శక్తివంతచర్యలు తీసుకుంటూ తోడ్పడాలని రాష్ట్రప్రభుత్వాలను కేంద్రం కోరింది.

మలేరియా నిర్మూలన పథకాన్ని ఇంతవరకు గ్రామీణ ప్రాంతాలలో మాత్రమే అమలు చేస్తున్నారు.

ఈ విధంగా పట్టణాలు, నగరాలలో నివసించే బాధావు నిర్మూలనమది ప్రజలకు మలేరియానుండి రక్షణ లేకుండా పోతున్నది ఈప్రాంతాలలో ఈవ్యాధికి గురైన ప్రజలద్వారా తిరిగి ప్రాంతాలైన గ్రామీణ ప్రాంతాలలోని ఈవ్యాధి వ్యాపించే ప్రమాదం ఎల్లప్పుడూ ఉంటుంది కాబట్టి నగరాలు పట్టణాలలో కూడా ఈ పథకాన్ని అమలు చేయడం ద్వారా దేశమంతటా ఈ వ్యాధిని కట్టుదిట్టంగా నిరోధించాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ భావిస్తున్నది

బర్మా, పాకిస్తాన్, నేపాల్ మొదలగు దేశాల నుండి వలసవచ్చే దోమలను నిరోధించడానికి సరిహద్దు ప్రాంతాలలో క్రిమిసంహారక ఔషధాలను దిట్టంగా చల్లుతున్నారు

లండన్ మార్కెట్‌లో బంగారం ధర విపరీతంగా తగ్గుదల

లండన్, జూన్ 14 (ఎఫ్‌పి)

బంగారం ధర గత నెల రోజులలోను అతి తక్కువస్థాయికి పడిపోయినది. ఔన్సు ధర 40-20 డాలర్లు నిర్ణయించారు గత రాత్రి అదే ధర కన్నా ఇది 1-10 డాలర్లు తక్కువ

లండన్‌లో బంగారం స్వేచ్ఛా వాణిజ్య ప్రారంభమైన తరువాత ధరలు ఇంత తక్కువస్థాయికి పడిపోవడం ఇదే ప్రథమం ప్రారంభంలో పరిణామాలు ధరలు పడిపోవడానికి ఒక కారణమని నిపుణులు అంటున్నారు.

భారత సైనికపరిషత్తులో ప్రవేశం

న్యూఢిల్లీ జూన్ 14

డెహ్రాడూన్‌లోని భారత సైనిక పరిషత్తులో 26వ పట్టభద్రుల కోర్సు 1969 జనవరి నెలలో ప్రారంభమౌతుంది. ఇది మరూరు ఒక సంవత్సరం పాటు జరుగుతుంది.

భారత సైనికపరిషత్తులో ఉచితంగా శిక్షణ యివ్వబడుతు ది. విద్యార్థి సైనికుల బలిదానాలు లేదా గాయపడ్డ సైనికుల బలిదానాలు 5000 రూపాయలకు మించకూడదు అటువంటి వారికి ఆర్థిక సహాయంకూడా మంజూరు చేస్తారు

ఇంజినీరింగ్, సిగ్నల్సుదళం, ఎలెక్ట్రికల్ అండ్ మెకానికల్ ఇంజినీర్లు, సైనిక విద్యాదళంలో యేర్పడివున్న జాబితాలకుగాను పురుషులను ఎన్నికచేసి వారికి శాశ్వత కమిషను నందజేస్తారు.

ఇంజినీరింగ్ విద్యార్హతలుగల అభ్యర్థులను ఎన్నికచేసి శిక్షణకాలానికి వారికి ప్రొబేషన్‌మీద, సెకండ్ లెఫ్టినెంట్ హోదాలో, స్వల్పకాలిక కమిషన్ మంజూరు చేస్తారు విరికి నిబంధనల ప్రకారం శాశ్వత కమిషన్ మంజూరు చేసినప్పుడు అది సమానరాంకు రెండేళ్ళ ముందునుంచి మంజూరుచేసినట్టుగా లెక్కించబడుతుంది

సైనిక విద్యాదళంలో ప్రవేశించ దలచే అభ్యర్థి ఎం. ఎ. లోకానీ, ఎం ఎస్. సి లోకానీ మొదటితరగతిలోకానీ, రెండో తరగతిలోకానీ ఉత్తీర్ణుడైవుండాలి. గ్రామాలయి విజ్ఞానశాస్త్రం గణాంకశాస్త్రం, మానసిక శాస్త్రం, సాంఘిక శాస్త్రం, భౌతిక శాస్త్రం, రసాయనిక శాస్త్రం, లేదా గణిత శాస్త్రాన్ని ప్రధానాంశంగా కలిగివుండాలి దీనితోడు విద్యాలోధనలో డిగ్రీకానీ, డిప్లమో కానీ వుండాలి. ఉన్నతపాఠశాలలోకానీ హయ్యర్ సెకండరీ స్కూల్ లో కానీ కళాశాలలోకానీ, లేదా విశ్వవిద్యాలయంలోకానీ విద్యాలోధనలో రెండు మూడేళ్ళు అనుభవం ఉండాలి.

ఇంజినీరింగ్ దళం, సిగ్నల్సుదళం ఎలెక్ట్రికల్ అండ్ మెకానికల్ ఇంజినీర్లదళంలో ప్రవేశించ కోరు అభ్యర్థుల వయస్సు 1969 జనవరి 1వ తేదీ నాటికి 20ళ్ళ పైగాను 27ళ్ళలోపుగాను ఉండాలి సైనిక విద్యాదళంలో ప్రవేశించ కోరు అభ్యర్థుల వయస్సు 28 ళ్ళకుపైగాను 27ళ్ళకు లోపుగాను ఉండాలి

ఈ దళంలో వున్న అభ్యర్థులు 1968 జూలై 31వ తేదీలోగా అందేట్టుగా దరఖాస్తులు పంపాలి. ప్రభుత్వోద్యోగులు ఆగస్టు 14వ తేదీలోగాను సైనికాలలోవున్న అభ్యర్థులు ఆగస్టు 31వ తేదీలోగాను చేరేట్టుగా దరఖాస్తులు పంపవచ్చును

"ఆర్మీ హెడ్ క్వార్టర్స్, ఎడ్జుటెంట్ జనరల్స్ బ్రాంచ్, 6 (ఎస్.పి) (డి) వెస్ట్ బ్లాక్ III ఆర్ కె. పురం న్యూఢిల్లీ 22 చిరునామాకు వారి దరఖాస్తు పాత్రాలను ఉచితంగా తెప్పించుకోవచ్చును, దరఖాస్తుపాత్రాలకొరకు ప్రవేశపెట్టినప్పుడు వయస్సు. విద్యాఅర్హతలు సాంకేతిక విద్యా అర్హతలు మొదలైన వివరాలు తెలపాలి. అభ్యర్థి చిరునామా వారి ఒక కవరు 28 × 10 కూడా పంపాలి.

నూలు దుకాణాల హమాలీల సంఘం

సికిందరాబాద్ జూన్ 14

సికిందరాబాద్ నూలు దుకాణాల సంఘం అనే శీర్షిక క్రింద 13 వ తేదీ "ఆంధ్రభూమి" 2 వ పేజీలో అచ్చయిన వార్త నూలు దుకాణాల హమాలీ సంఘానికి సంబంధించినదని పాఠకులు గమనించ ప్రార్థన.

కలీ నూనె అమ్మిన తెనాలి వర్తకునికి జరిమానా విధింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 14

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పద్మధీర్ అహమదీ నేడు తెనాలికి చెందిన నూనె వర్తకుడు రామలింగయ్యకు ఆహార పదార్థాల కల్తీ నిరోధక చట్టం సెక్షన్ (1) కింద 200 రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించనిపక్షం లో మూడు నెలల పాటు ఖైదులో నిర్బంధించవలసి వస్తుందని తీర్పు చెప్పారు.

82 శాతం రిఫైన్ పెరుగుతో గల నూనె 18 శాతం కొబ్బరినూనె కలిపి అమ్మినందువల్ల కొనుగోలుదారు ఆరోగ్యానికి హాని కలుగుతుందు కాబట్టి కల్తీ నిరోధక చట్టం రామలింగయ్యకు వర్తించదన్న కారణంపై మున్సిఫ్ మేజిస్ట్రేట్ అతనిని వదలి వేశారు. హైకోర్టు మున్సిఫ్ మేజిస్ట్రేట్ అభిప్రాయాన్ని త్రోసి పుచ్చారు పెరుగుతో నూనెకలిపి కొబ్బరి నూనె అనేవి మార్కెటు వంటకు వాడుకుంటారు కాని రిఫైన్ పెరుగుతో గల నూనె అనేది వంటకు వాడుకునేది కాదు నూనెగా చట్టం గుర్తించదని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.

కార్పొరేషన్ ప్రత్యేక కమిటీల నియామకం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 14

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నేడిక్కడ సమావేశమై ఐదు ప్రత్యేక కమిటీలను, అడ్‌హాక్ కమిటీలను ఎన్నుకున్నది.

పబ్లిక్ కమిటీ సభ్యులుగా ఈ క్రింది వారు ఎన్నికైనారు: శ్రీయుతులు అబ్దుల్ బాకర్, పి. బలరామ్, ఎన్. దశరథ్‌జీ, దయానంద్, జగదీశ్ ప్రసాద్ కైస్వాల్, ఇ. మహాలక్ష్మి, అన్వర్ అలీఖాన్, మహమ్మద్ ఇసాక్, ఇ. రాజయ్య, ఎ. సర్వర్ ఖాన్, కె. యాదయ్య, పి. మార్కండేయరెడ్డి, జి. వీరమల్లారెడ్డి, జి. విజయలక్ష్మి, శ్రీమతులు అలా దేవి, మణిజాన్సీ.

కన్సర్వేషన్ అండ్ మార్కెట్ కమిటీ: శ్రీయుతులు అనంతరామిరెడ్డి, కాలయ్య, ఎ. ధర్మపాల్, హెచ్. ఆర్. హరిశ్చంద్ర, జగదీశ్ ప్రసాద్ కైస్వాల్ శారీరామ్, ఎర్రం లక్ష్మీనారాయణ ముత్తిమయ్యగౌడ్, కె. వి. నరసింహారావు, జి. నరసింహారావు యు. కె. రంగనాయకులు వి. సత్యనారాయణ, ఎ. వర్కేష్, ఎస్. రాములు, ఎం. కుమార్, శ్రీమతి ఖదీజాబాను

కాపలాలు, నివారణల కమిటీ: శ్రీయుతులు బాలయ్య భీష్మదేవ్ గులామ్ గౌస్‌ఖాన్, గులామ్ మహమ్మద్, కాజా నిజాముద్దీన్, కె. కొండారెడ్డి, మహమ్మద్ ఖమరుద్దీన్, వి. యం. రాజ్, టి. రాములు, ఎ. శ. కరరావు అర్, శంకరరావు అయ్యర్ రహమత్ అలి, వై. వెంకటేశ్వరరావు, వై. వెంకయ్య ఎస్. యాదగిరి, శ్రీమతి పరోజినీదేవిపుల్లారెడ్డి

ఆరోగ్య, కార్మిక, విద్యా కమిటీ: శ్రీయుతులు కె. ఆర్. అబ్బయ్య, వి. నిరాబ్యామి, ఎ. రామమంతారావు. కె. ఆర్. కృష్ణస్వామి, ఎస్. లక్ష్మీనారాయణ, వి. మాణిక్యం, నాగమల్లప్ప, నజీరుద్దీన్ అహమ్మద్, రాజా కృష్ణ కైస్వాల్, కె. రామారావు, రామదాస్. ఎ. ఆర్. శ్యాంసుందర్ రావు. సత్యనారాయణగుప్త, పి. శ్రీనివాసరావు. జి. యాతవరావు. శ్రీమతి కుముద్ నాయక్.

ప్లానింగ్, అభివృద్ధి, మురికివాడల అభివృద్ధి కమిటీ: శ్రీయుతులు ధర్మపాల్, జాన్‌బాబు హరిజాలాయణ జగదీశ్ ప్రసాద్ కైస్వాల్, కనకయ్య జాజా అబుసలియాదీ మహమ్మద్ అబ్దుల్ మజీద్, కె. వి. నరసింహారావు, ఎ. రామస్వామి, వి. రామస్వామి ఎం. చంద్రయ్య వి. స్వామి, శివప్రసాద్, ఎన్. ఎల్లయ్య శ్రీమతి కుసుం కుమారి

అడ్‌హాక్ సహాయక కార్యక్రమాల కమిటీ: శ్రీయుతులు దేవేందర్ గోపాల్ మిట్టి. గోవిందసింగ్, జగదీశ్ ప్రసాద్ కైస్వాల్, కె. కొండారెడ్డి, ఎస్. లక్ష్మీనారాయణ, ఇ. వి. పద్మనాభన్, రామారావుడోకె, ఎం. ఆర్. శ్యామ్ రావు

విద్యా విషయాల ఉపసంఘం సమావేశం

హైదరాబాద్ జూన్ 14

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం నియమించిన విద్యావిషయాల ఉపసంఘం సమావేశం రవీంద్రభారతి భవనాలలోని కమిటీ గదిలో జూన్ 15వ తేదీ సాయంత్రం 5 గంటలకు జరుగుతుంది.

పంజాబ్ ఆర్థికమంత్రి నగర పర్యటన

హైదరాబాద్ జూన్ 14 (పి టి ఐ)

పంజాబ్ ఆర్థిక మంత్రి డాక్టర్ జగ్జీత్ సింగ్ జూన్ 18వ తేదీన హైదరాబాద్ వస్తారు అదేరోజు ఆయన సాలార్‌జంగ్ మ్యూజియం, సెహరా జాలాజికల్ పార్కులను సందర్శిస్తారు సిమ్లాలో జరగబోయే సమావేశానికి వెళ్తారు జూన్ 19 సాయంత్రం తిరిగి హైదరాబాద్ వస్తారు మర్నాడుఉదయం ఆయన బాంబేకి వెళ్తారు ఆక్కడి నుండి జూన్ 21వ హైదరాబాద్ తిరుగుప్రయాణం అదేరోజు మధ్యాహ్న విమానంలో ఢిల్లీ వెళ్తారు

డ్రైవింగ్ లైసెన్సులు తీసుకోడానికి గడువు పొడిగింపు

హైదరాబాద్, జూన్ 14

సైకిలు రిక్షాలో వివిధ కారణాల యజమానులు, డ్రైవర్లకు తమ రిక్షాస్టాండ్ల నూ, డ్రైవింగ్ లైసెన్సులనూ 1968 జూన్ 15వ తేదీలోగా తమ దగ్గరుండేలా కొరవలసిందిగా పోలీసు కమీషనరు కార్యాలయం వారు 1968 ఏప్రిల్ 6వ తేదీన ఒక ప్రకటన జారీచేయటం జరిగింది. కాని పలు కారణాలైన వివిధ కారణాలవల్ల సైకిలు రిక్షాల లైసెన్సులన్నింటినీ ఈ గడువులోగా పునరుద్ధరించడం సాధ్యపడలేదు.

కాబట్టి అన్ని రకాల కారణాల రిక్షాస్టాండ్లను లైసెన్సుల పునరుద్ధరణకు గడువును 1968 జూన్ 15వ తేదీ నుండి ఒక నెలపాటు పొడిగించారు. యజమానులు డ్రైవర్లందరూ ఈ నెలరోజులలోగా తమ లైసెన్సులనుపునరుద్ధరించుకోవాలి పునరుద్ధరించబడని లైసెన్సులను పట్టుకోవడం రద్దు చేయవచ్చును. ప్రాసిక్యూట్ చేయవచ్చు.

మన దేశ వైమానిక సంస్థకు బ్రిటిష్ పత్రిక అభినందనలు

లండన్, జూన్ 14

భారత వైమానిక సంస్థ ఇండియన్ ఎయిర్ లైన్స్ త్వరితగతిన అభివృద్ధి చెందుతున్నదని అంతర్జాతీయ రవాణా పత్రిక "ఎయిరోస్పేస్" ప్రశంసించినది.

"ఇండియన్ ఎయిర్ లైన్స్" గురించి "ఎయిరోస్పేస్" పత్రిక ఇలా వ్రాసింది: "గత కొద్ది నెలలలో ఇండియన్ ఎయిర్ లైన్స్‌లో నచ్చినన్ని మార్పులు చాలా కొద్ది వైమానిక సంస్థలలో వచ్చినవి. అకస్మాత్తుగా జయటికి కనిపించే మార్పు మాత్రమే కాదిది

"ఇంత తక్కువ వ్యవధిలో ఇంత ఎక్కువ అభివృద్ధిని సాధించినందుకు ఈ సంస్థ కొత్త జనరల్ మేనేజర్ శ్రీ కె. టి. సత్కరవాలాను అభినందించాలి వారు ఈ ఉద్యోగంలో చేరి సంవత్సరం పూర్తి కాలేదు కా. అయినప్పటికీ ఇంతవరకూ చేసిన యోధ్యాట్ల ఫలితంగా, యీ సంస్థకు ఇంతవరకూ వస్తున్న నష్టం చాలా వరకూ తగ్గినది. సమర్థవంతంగా పనిచేస్తున్నది. సంస్థ.

రూపాయి మారకం రేటును తగ్గించడం, వేతనాలు పెరగడం, ఇంధనాలపై పన్నులు పెరగడం వంటి సమస్యల నెదుర్కొంటున్నప్పటికీ ఈ సంస్థ మెలకువ నడపటం 4 సెర్వీసులు జూర్తి మాత్రమే నడుపుతు సిస్తున్నది ప్రపంచ విమాన సంస్థల చార్జీలన్నింటిలో ఇదే తక్కువ.

సంస్థను సమర్థవంతంగా నిర్వహించే పద్ధతులను శ్రీ సత్కరవాలా అమలు జరిగేటట్లు చేస్తున్నారు. విమానయాన సంస్థల నిర్వహణలో ఇంతకు ముందు అనుభవం లేకపోయినప్పటికీ సంస్థ ఎదుర్కొంటున్న సమస్యలేమిటో అంతిమాలలోనే గ్రహించి, వాటిపరిష్కారానికి యత్నించుతున్నారు.

మంత్రుల పర్యటనలు

కమ్యూనిటీ డెవలప్‌మెంట్ శాఖా మంత్రి శ్రీ జి. వి. నరసింగరావు జూన్ 18వ తేదీన ఏలూరు వెళ్తారు. మర్నాడు అచ్చట రైతు లేవర్ బిల్డింగ్‌ను ప్రారంభిస్తారు. చిలకలపూడి పిప్పరలవద్ద పంపిణీ ప్రారంభిస్తారు. 20వ తేదీ దొడ్డిపట్లవారితెనకు ప్రారంభోత్సవం చేస్తారు. కాకినాడలో రేవును, స్థానిక భవన నిర్మాణాలనూ పరిశీలిస్తారు మర్నాడు పోరింగ్ వంతెన తనిఖీచేసి 22వ తేదీ ఉదయం రాజధానికి తిరిగివస్తారు.

* * *

కేంద్ర పునరావాస శాఖ ఉపమంత్రి శ్రీ డి. ఆర్. రావత్ జూన్ 16వ తేదీ మధ్యాహ్నం విమానంలో ఢిల్లీనుండి హైదరాబాదుకు వచ్చి మర్నాడు హాయత్‌నగర్ 4-30 గంటలకు కారులో కాకినాడ వెళ్తారు నగరంలో ఆయన తనిఖీ వ్యూహం అతిథి గృహంలో మకాం చేస్తారు.

ఆత్మ పరీక్షలు

10000 సెలకి రూ 200 50 సెలలు	20000 సెలకి రూ 400 50 సెలలు
2500 సెలకి రూ 50 50 సెలలు	5000 సెలకి రూ 100 50 సెలలు
1000 సెలకి రూ 20 50 సెలలు	1500 సెలకి రూ 30 50 సెలలు
750 సెలకి రూ 30 25 సెలలు	1250 సెలకి రూ 30 25 సెలలు

మాధవదాస్

చిలాపూర్ ప్రయివేట్ లిమిటెడ్

అబిడ్ సెంటర్, హైదరాబాదు. ఫోన్: 46225

Kiron

Kirloskar మోనోబ్లాక్ పంపులతో మీ పొలములను ఎక్కువ సారవంతముగా చేసుకోండి

కిర్లోస్కర్ మోనోబ్లాక్ పంపులు ఒక షాఫ్ట్ మీద, ఒక పూర్తియైన యూనిట్టుగా ఉండేలా డిజైనుచేయబడి తయారుచేయబడుతున్నాయి. అందువలన వీటికి వేరే పంపు షాఫ్ట్, పంపు బేరింగ్ మరియు కప్లింగ్ అవసరము లేదు. ఇలా తయారైన పూర్తి యూనిట్టు ఎంతో సులభమైనది, యిమిడికగా ఉంటుంది—అయినా ఒకటో రకముగా పనిచేసుంది.

ప్రధానమైన అంశములు:

● ఎలైనమెంట్ తప్పుటకు తక్కువ అవకాశములు ● ఏ విధముగా అయినా అమర్చవచ్చును ● నడుపుటకు అయే ఖర్చులు తక్కువ.

శ్రీ కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, పూణే తయారుచేయబడుతున్న పంపులు మరియు కిర్లోస్కర్ ప్రైడ్ మార్కును చెలువుతుంది.





తయారుచేయువారు: కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, దేవాస్ (మధ్య ప్రదేశ్)

రిజిస్టర్ మరియు హెడ్ ఆఫీసు: ఉద్యోగ భవన్, కింగ్‌రోడ్, పూణా-2.

STUSA/1/67.

12 పసంయుక్త వారం!

మీ కుటుంబంలో అందరికీ వినోదాన్నిచ్చే చిత్రం

ఎ. వి. ఎం ప్రొడక్షన్స్ వారి

రాము

నటీనటులు: పద్మశ్రీ, ఎన్. టి. రామారావు, జమున, ఎస్. వి. రంగారావు, రేలంగి, మాస్టర్ రాజకుమార్

దర్శకత్వం: ఎ. సి. త్రిలోక్ చందర్

AVM PRODUCTIONS

దీపక్ హైదరాబాద్ ప్యారడైజ్ సికిందరాబాద్

ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30

రామా వరంగల్ అశోక్ నిజామాబాద్ వెంకటలక్ష్మి ఖమ్మం నాగేశ్వర్ కొత్తగూడెం

—మూవీస్ ప్రైవేట్ లిమిటెడ్ రిలీజ్

6వ సంయుక్త వారం

గుహదేవ ఫిల్మ్స్ వారి

"షికార్"



ఆషాపరేఖ్, ధర్మేంద్ర, వంజీవ్‌కుమార్, రెహమాన్, కిశోర్, హెలెన్, జానీవాకర్.

కథ, దర్శకత్వం: ఎ. భీమ్‌సింగ్

సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్

రోజూ 3 ఆటలు: 3-30, 6-30, 9-30

శ్రీకృష్ణ (పై) లిమిటెడ్ రిలీజ్

నేడే చూడండి!

ఇంతముందు ఏ చిత్రానికీ లేని విధంగా ఇంతకుముందు చూడకపోతే అందరూ అంటున్నారు

ఫోర్ ఫిల్మ్స్

హమ్‌దోనో డాకూ

కిషోర్ కుమార్, అనూప్ కుమార్, శశి కపూర్, శామ్‌కుమార్, సుందర్

సంగీతం: శోభా

మినర్వా

హైదరాబాద్ నేడు, రేపు 4 ఆటలు: 12-00, 3-15, 6-15, 9-30

శోభా 3 ఆటలు 3-30, 6-30, 9-30

తేయస్ ఫిల్మ్స్ డిస్ట్రిబ్యూటర్ (బెంగుళూరు) రిలీజ్

18వ సంయుక్త వారం

ఎ. వి. ఫిల్మ్స్

పత్థర్ కె సనమ్

తారా మనకలర్

సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్

నూతన తారలు రెహమాన్, మనోజ్‌కుమార్, సంజీవ్, ప్రాణ్, మహమ్మద్

సవరంగ్-హైదరాబాద్ శాయ్‌టాకీస్-బోల్లారం

రోజూ 3 ఆటలు: 3-15, 6-30, 9-30.

మరియు ప్రభాత్-నాందేడ్

ఏ థియేటర్ వారు అడిగినా రిలీజ్

నేడే చూడండి!

ఆంధ్రప్రదేశ్‌లో ప్రథమంగా తీసిన ప్రముఖ పౌరాణిక చిత్రం

సినిమాస్కోపులో ఈస్ట్‌మన్ కలర్‌లో

నేటి అరుంధతి

దర్శకత్వం: కె. వి. నందనరావు

జమున, శాస్త్రిగారావు, గుమ్మడి, అంజలి, నాగయ్య, ఉదయ్‌కుమార్, జోలిరోజారమణి

శీష్ మహల్-అమీర్ పేట, హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 3-30 6-30, 9-30

శ్రీధర్ మూవీస్ రిలీజ్

ఆబాల గోపాలాన్ని మురిపించే ఉత్తమ సాంఘిక చిత్రం!

తప్పక చూడండి!!

సూర్యకాంతం, విజయనిర్మల, కృష్ణ, హరనాథ్, రాజ్‌బాబు, జయంతి, రమాప్రభ, పుష్పకుమారి, నాగభూషణం

కమల్-హైదరాబాద్ రీగల్-హైదరాబాద్

నటరాజ్-సికింద్రాబాద్ సరోజ్-వరంగల్

నేడు రేపు రోజూ 4ఆటలు: ఉ: 11-00, 2-30, 6-00, 9-30

అడ్వాన్స్ బుకింగ్

కమల్ నటరాజ్‌లలో ఆటల సమయమందు మాత్రమే

పుట్టకురుపువ్యాధి చికిత్సకు ఉపయోగపడే కొత్తయంత్రం

లండన్, జూన్ 14

పుట్టకురుపువ్యాధితో బాధపడే రోగులకు ఉపయోగపడే కొత్తయంత్రాన్ని మాంచెస్టర్ విశ్వవిద్యాలయం శాస్త్రజ్ఞులు ఇక్కడి ట్యూటర్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో తయారుచేసుకున్నారు. ఇదివరకు ఉన్న "పంపు" వంటి సాధనం. స్వాధీనగురైన శరీరభాగానికి చికిత్సచేయడానికి ఉపయోగపడుతుంది.

చికిత్సకొరకేగాక యీ యంత్రాన్ని వైద్య శరీరావయవానికి తగిలి, చుట్టుపక్కల మామూలుగా హాయిగా మసులుకొనగలుగుతాడు. తనిఖీరీదు తక్కువ. ఒక రోటుముంది మరొకరోటికి మలభంగా పిమకు పెళ్ళవచ్చు. పూర్తిశుభ్రంగా కాన్సర్ రోగులకు ఆస్పత్రిలో వైద్యులు చికిత్సచేస్తారు. రోగికిగొట్టాలు తగిలించుకొని, శరీరభాగానికి తీసుకుంటారు.

"మెథోక్సిఫ్లూరిన్" అనే మందును రోగి రక్తప్రవాహంలోకి పంపిస్తారు. రోగి శరీరంలోని పుట్టకురుపు వ్యాధి జీవకణాలను ఈ మందు చంపుతుంది.

ఈ మందును వైద్యశాస్త్రజ్ఞులతో మాత్రమే రోగికి ఇవ్వాలి. ఈ కొత్త యంత్రం ఆ మందును చాలా సులభంగా చేస్తుంది. సిలికోన్ రబ్బరుతో నిండిన రబ్బరుగొట్టం ఉక్కుతో ఉంటుంది. ఈ యంత్రంలో, ప్లాస్టిక్ గొట్టంలో నుంచి, ఎలక్ట్రిక్ పంపులతో మందును నెమ్మదినెమ్మదిగా పరిశోధనశాలలోకి రోజూ 10-12 సి. సి. చొప్పున శరీరంలోకి పంపించుతుంది.

ఇప్పుడు వాడుకలో ఉన్న ఇట్టి యంత్రాలు బ్యాటరీలతో గాని విద్యుత్ సహాయంతో పనిచేస్తవి. రోగికి అవాస్తవ్యగా ఉంటుంది.

ఈ మాంచెస్టర్ పరికరం చాలా తేలికగా ఉంటుంది- చేతి సంచి అంత ఉంటుంది. శరీరానికి తగిలి చప్పుడు కోటుజేబులో జారిపెట్టవచ్చు.

క్లినిక్ ఆస్పత్రిలో యీపరికరంతో ప్రయోగాలు జరుగుతున్నవి.

జాతీయ సమైక్యతా మండలి సమావేశం

శ్రీ నిజలింగప్ప పాల్గొంటారట

న్యూఢిల్లీ, జూన్ 14 (పి.టి.ఐ)

వచ్చేవారం శ్రీనగర్‌లో జరిగే జాతీయ సమైక్యతా మండలి సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప పాల్గొంటారు. ఈ సమావేశంలో పాల్గొనడానికిగాను శ్రీ నిజలింగప్ప ఇతర కార్యక్రమాలు కొన్నిటిని రద్దు చేసుకున్నారు.

జూన్ 17న రిట్రెంచ్‌మెంట్ వ్యతిరేకదినం జరపాలని రాష్ట్రోపాధ్యాయుల నిర్ణయం

హైదరాబాద్, జూన్ 14

1967 మే 1వ తేదీ తరువాత నియమించిన ఉపాధ్యాయులందరినీ తొలగిస్తూ ఇటీవల ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ జూన్ 17వ తేదీన తెలంగాణాలంతటా నిరసనదినం జరపాలని రాష్ట్రోపాధ్యాయుల సంఘం రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. మూడురోజులుగా జరుగుతున్న మండలి సమావేశం నేడు ముగిసినది.

అన్ని యాజమాన్యాలక్రింద పనిచేస్తున్న స్కూళ్ళలో నియమించిన ఉపాధ్యాయులందరినీ తొలగిస్తూ ప్రభుత్వం మే 18వ తేదీన ఉత్తర్వు జారీచేసింది. ఉపాధ్యాయులు ఈ ఉత్తర్వుకు వ్యతిరేకంగా ఆందోళనచేసిన ఫలితంగా 1967 మే 1వ తేదీ తరువాత నియమించిన ఉపాధ్యాయులకు మాత్రమే వర్తించేటట్లు ప్రభుత్వం సవరించింది. ఈ సవరించిన ఉత్తర్వుక్రిందకూడా ఒక్క తెలంగాణా ప్రాంతంలోనే రెండువేలమంది పైగా నిరుద్యోగులవుతారు.

ఉపాధ్యాయుల రిట్రెంచ్‌మెంట్‌ను ఖండిస్తూ తీర్మానించడమే కాక, ఆ ఉత్తర్వును ప్రభుత్వం ఉపసంహరించుకోవలసినదిగా కృతనిశ్చయంతో పోరాటం జరపాలని కూడా ఈ మండలి తీర్మానించినది.

పాఠశాలలు తిరిగి తెరిచే తేదీ జూన్ 17న "రిట్రెంచ్‌మెంట్ వ్యతిరేకదినం" జరపాలని, ఆ నాడు రాజధానిలో, జిల్లా కేంద్రాలలో, సబ్‌డివిజన్ కేంద్రాలలో, నిరసన సభలు జరపాలని మండలి నిర్ణయించినది. ఉపాధ్యాయసంఘం జరపదలచుకొన్న ఆందోళనలో ఇది మొదటి చర్యఅని, తరువాత గైకొనవలసిన చర్యలు గురించి కార్యవర్గం నిర్ణయిస్తుందని ఆ సంఘం ప్రకటించినది.

మండలి సమావేశానికి కొత్త అధ్యక్షుడు శ్రీ ఎమ్. బాలకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. నిరసన సభలకు జయప్రదం చేయాలని మాజీ ప్రధానకార్యదర్శి శ్రీ పి. రామబ్రహ్మం విజ్ఞప్తి చేశారు.

మండలి కొత్తసభ్యులు

ఆ తరువాత ముందు శ్రీ డి. తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగినసమావేశంలో రాష్ట్ర మండలికి ఈక్రింద వారిని కొత్తగా చేర్చుకొన్నారు: శ్రీయుతులు భావరావు, పి. ముల్లయ్య, మృత్యుంజయ శర్మ, వి. నరసింహారెడ్డి, డి. రాజన్న, ఆర్. రామబ్రహ్మం, ఎస్. రామమూర్తి, ఎస్. సత్యనారాయణరావు, వెంకటమూర్తి, డి. సత్యనారాయణరావు.

ఈ సమావేశానికి రాష్ట్రసమితి తరఫున ఉపాధ్యాయ ప్రతినిధులు శ్రీయుతులు వి. పి. రాఘవాచారి, జె. ముక్తారెడ్డి తోపాటు రెండువందల మందికి పైగా ప్రతినిధులు హాజరైనారు.

సంఘ అధ్యక్షుడు శ్రీ ఎ. వ్యాసమూర్తి సమావేశానికి సమర్పించారు.

కంప్యూటర్లే పనులు చేసే కర్మాగారం

లండన్ జూన్ 14

పనులన్నీ కంప్యూటర్లే చేసే కర్మాగారం నిర్మాణం లండన్ చేరువలోని డెట్‌ఫర్‌లో పూర్తి కావస్తున్నది.

ప్రపంచంలో ఇట్టి కర్మాగారాలలో ఇది మొదటిది. ప్రాథమికస్థితి ఈ సంవత్సరాంతంలో ఉనికి గుర్తుకుంది. సిగరెట్లు, సిగరెట్ల పెట్టెలూ తయారుచేసే యంత్రాలకూ పొగాకు సుగంధద్రవ్యాలు చేసే యంత్రాలకూ నిర్మించుతుంది ఈ కర్మాగారం.

ఈ కర్మాగారం తయారు చేసే టన్నివరకులను తయారు చేసే మామూలు కర్మాగారంలో జరిపేవంటుంటుంది. ఈ కొత్త కర్మాగారంలో 48 మంది మాత్రమే పనిచేస్తారు. అయితే 800 యంత్రపరికరాలతో పనిచేసే కర్మాగారంలో తయారయేటన్ని యంత్రాలను నిర్మించగలుగుతారు.

ఉత్పత్తి తమలను కంప్యూటర్ కంట్రోల్ చేస్తుంది. మరి తయారుచేయవలసినది కంప్యూటరే నిర్ణయించుతుంది. మారవలసున్న మాగ్నెటిక్ టేప్‌లను యంత్రాలకు కంప్యూటరే అందచేస్తుంది. యంత్రాలకు కావలసిన వరయిన లోహాన్ని కంప్యూటరే అందచేస్తుంది.

401 పంచాయతీలకు సామూహిక రేడియో సెట్లు

హైదరాబాద్, జూన్ 14

హైదరాబాదు జిల్లాలోని 401 పంచాయతీలకు, ఏప్రిల్ నెలాఖరు వరకు సామూహిక రేడియో సెట్లను పరఫరా చేయడం జరిగింది. ఈ జిల్లాలో మొత్తం 583 సామూహిక రేడియో సెట్లు పనిచేస్తున్నాయి. రాష్ట్రంలో జిల్లాలోని ప్రతి పంచాయతీలోనూ సామూహిక రేడియో సెట్లు నెలకొల్పబడిన జిల్లాలలో యిది మూడవది. మిగతా రెండు జిల్లాలు కృష్ణా, ఖమ్మం. భారత ప్రభుత్వ సబ్సిడీ పథకంక్రింద వీటిని నెలకొల్పుతున్నారు. ఏప్రిల్ మొదటి తేదీనాటికి రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో మొత్తం 15,670 సామూహిక రేడియో సెట్లు జనసంబంధశాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్నాయి.

ఖాదిల్లార్ రుమేనియాకు పయనం

న్యూఢిల్లీ, జూన్ 14 (యుఎన్ఐ)

లోక్‌సభడిప్యూటీస్పీకర్ శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్ నేడు రుమేనియా, యుగోస్లావియా దేశాలలో అధికార పర్యటనకై బయలుదేరి వెళ్ళారు.

ఆయన జూలై మొదటి వారంలో స్వదేశానికి తిరిగివస్తారు.

గోలీపురా కోదండ రామస్వామి దేవస్థాన జీర్ణోద్ధరణ సంఘం

హైదరాబాద్, జూన్ 14

గోలీపురం కందికల్ మెట్టులోగల శ్రీ కోదండరామస్వామి దేవస్థాన జీర్ణోద్ధరణకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశ్రమలమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటుచేసింది. ఆరోగ్యశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు గౌరవాధ్యక్షుడు శ్రీ బిట్ల చిలుకయ్య, శ్రీ ఏనుగుల సత్యయ్య, శ్రీ కొల్లి నరహరిరావు కమిటీ సభ్యులుగా నియమితులైనారు.

ఈ కమిటి ఆలయజీర్ణోద్ధరణకై నిధులు సేకరించడం ప్రారంభించింది. దాతలు ఇచ్చిన విరాళాలు దేవాలయ ధర్మాదాయశాఖ పబ్లిక్ ట్రస్టీ కమిటీ పేరగానీ, కమిటి సభ్యుల పేరగానీ పంపించవచ్చును.

విదేశాలతో బ్రిటన్ వాణిజ్యం ఇంకా పెరగడం సంభవం

లండన్, జూన్ 14

బ్రిటన్ నుంచి ఎగుమతులు ఈ సంవత్సరం ఎక్కువయ్యే అవకాశం ఉన్నది. దీనితోపాటు దేశంలో ఉత్పత్తి పెరిగే సూచనలు ఉన్నవి. వీటి ఫలితంగా దిగుమతులూ-చెల్లింపుల పద్దులో వచ్చే సంవత్సరం కూడా మొత్తం మిగులుపడే అవకాశమున్నదని చేపవల్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫ్ ఎకనమిక్ అండ్ సోషల్ రిసెర్చ్ కైర్మాపిక సమీక్షలో ఉన్నది.

పరిశోధనలు జరిగింతే వ్యవస్థ ఇది ఇందు పనిచేసే వారందరూ అర్థిక నిపుణులు, ఈ సంస్థ అంచనా ఇలా ఉన్నది. ఎగుమతులు మూడోశాతంలు పెరుగుతవి. యంత్రాలూ, పారిశ్రామిక సంస్థలలో పెట్టుబడి మూడో 70వంతులు పెరుగుతుంది. పరోక్ష పాడ్యిల్లో ఆ సంవత్సరం మొదట అరువెల్లో కూడా మొత్తం మిగులు ఉన్నదే అవకాశమున్నది, అంతకంటే ఎక్కువ మిగులు పడుతుంది ఆతరువాత అరువెల్లో వచ్చే సంవత్సరం కూ 30,00,00,000 కూ 40,00,00,000ల మిగులు పడ్డదే అవకాశమున్నది.

అంగారం నిలవలూ, మూలధనానికి కాయకీ అయిన కరెన్సీ నిలవల పరిస్థితి ఇప్పటివలెనే మెరుగుపడుతూ పక్షలో, ఈ సంవత్సరం మొత్తంమీద నిలవలూ-చెల్లింపులూ తరుగుదల ఉన్నప్పటికీ, 1969లో పరిస్థితి మెరుగుపడి, మిగులు పడ్డదుతుందని ఈ పత్రిక అంచనా వేస్తున్నది.

నిపుణులు పనిచేస్తున్న యీ వ్యవస్థ బ్రిటన్ నిలవలూ - చెల్లింపులను గురించి ఈ విధంగా అభిప్రాయపడడం చాలా ప్రోత్సాహకరంగా ఉన్నది ప్రభుత్వ అంచనాలకు దగ్గరగా ఉన్నది ఈ అంచనా.

షార్టు సర్వీస్ కమిషన్ కోర్సు

హైదరాబాద్, జూన్ 14

మన్రాసులోని ఉద్యోగుల శిక్షణ పాఠశాలలో 1969 మే నెలలో, 8వ షార్టు సర్వీస్ కమిషన్‌కోర్సు ప్రారంభమౌతుంది. 1969 మే ఒకటవ తేదీనాటికి 19-25 సం. ల మధ్యవయస్సు గల, యింటర్మీడియట్ లేదా అందుకు సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులైన పౌరులు సైనికోద్యోగులు ఈ కోర్సుకై దరఖాస్తులు పెట్టుకొనవచ్చును.

అభ్యర్థులు, 1968 ఆగస్టు, 10నాటికి ఢిల్లీ ఫీరియా సర్టిఫికేట్ ఫీరియా బ్రిగేడ్ హెడ్ క్వార్టర్స్‌కు చేరేటట్లు, విడిగా గీతంపై ఈ క్రింది వివరాలు ప్రాని దరఖాస్తులు పంపుకోవచ్చును- పేరు, తండ్రిపేరు, పూర్తి చిరునామా, జాతీయత, వయస్సు, విద్యాయోగ్యతలు.

జాతీయ రక్షణ అకాడమీ

ఖడక్‌వాస్లాలోని జాతీయరక్షణఅకాడమీలో 1969 జూలైలో ప్రారంభం కానున్న నలభై రెండవ కోర్సులో అభ్యర్థులను చేర్చుకొనే నిమిత్తం, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ 1968 డిశంబరు 17, 18 తేదీలలో నిర్ణీత కేంద్రాలలో పరీక్ష జరుపుతుంది. 1969 జూలై మొదటి తేదీనాటికి 16-17 1/2 సంవత్సరాల మధ్య వయస్సులో వుండి మెట్రిక్యులేషన్ లేదా అందుకు సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులైనవారు దరఖాస్తు చేయడానికి అర్హులు.

భారతదేశంలోని అభ్యర్థులు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ వారికి దరఖాస్తులు కాళీలు చేయడానికి 1968 జూలై 22 తేదీ ఆఖరిరోజు.

వంగపాడులో 16 మంది అరెస్టు

పోలీసులపై రాళ్ళు విసరారని ఆరోపణ

వరంగల్, జూన్ 14 (పిటిఐ)

వరంగల్ జిల్లా వంగపాడుడీ గ్రామంలోని దెమ్మర శాలలో దాగివున్న వేరస్తులను పట్టుకోవడానికి వెళ్ళిన పోలీసులపై రాళ్ళు విసరగా ఇద్దరు స్త్రీలతో సహా మొత్తం 16 మందిని అరెస్టు చేసారు.

ఈ నెల 8వ తేదీ రాత్రి జరిగిన యీ సంఘటనలో అరుగురు పోలీసులు గాయపడ్డారు.

అరెస్టయిన వారంతా వంగపవోడీ గ్రామస్తులే. అరెస్టుచేసి వారందరినీ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా వారందరినీ యీ నెల 30వ తేదీవరకు జుడిషియల్ కస్టడీలో ఉంచవలసినదిగా ఆదేశించినట్లు చేసారు.

జనసంబంధశాఖ మంత్రి నిజామాబాద్ పర్యటన

హైదరాబాద్ జూన్ 14

జనసంబంధ, గ్రామీణ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జూన్ 22వ తేదీన జూలైలో హైదరాబాదు నుంచి నిజామాబాదు వెళ్ళారు. అచ్చట నిజామాబాదుజిల్లా లీడ్ మజ్దూర్ సంఘాన్ని ప్రారంభించి ఆదేరోజు శాస్త్రి నగరానికి చేరుకుంటారు.

Introducing

Ideal for utensils, crockeries, tiles, tubs, floors & sinks

సౌత్ ఇండియాకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు

బాలాజి ఆర్గానిక్ కెమికల్స్ (ప్ర) లిమిటెడ్

పోస్టుబాక్స్ నెం. 1505

బెంగుళూరు-6

"వాక్స్‌పోల్" తదితర ప్రాడక్టులతో సహా ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపార నిబంధనలకు దయచేసి వ్రాయండి:

వేరిడ్ ఏజన్సీస్

1-2-511, సుల్తాన్ బజార్, హైదరాబాద్-1

టెలిఫోన్ నెం. 51045

ఆకాశవాణి — ఆదివారం 16-6-1968

హైదరాబాద్-ఎ

406.4 మీ (740 కి.హెర్ట్జ్)
62.50 మీ (4800 కి.హెర్ట్జ్)
ఉ: 6-30 నుండి 7-45 వరకు
42.02 మీ (7140 కి.హెర్ట్జ్)
ఉ: 8-00 నుండి 9-30 వరకు
30.86 మీ (9720 కి.హెర్ట్జ్)
మ: 12-30 నుండి 4-00 వరకు
62.50 మీ (4800 కి.హెర్ట్జ్)
సా: 5-55 నుండి రా: 10-40 వరకు

ఉ: 6-30 వందేమాతరం, మంగళధ్వని కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తి రంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే) 7-30 అమరవాణి 7-45 స్తుతి మాల 7-55 సూక్తిముక్తావళి 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 పద్మశ్రీలు 9-15 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 రంగవల్లి 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, చిత్రసీమ 2-15 బాలవినోదం 3-00 ప్రతిమ వాణిక 4-00 ప్రసార సమాప్తి.

సా: 5-55 స్థానిక ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్, కడపలకు మాత్రమే) 6-25 ముఖ్యప్రకటనలు, విశ్రామ సంగీతం 6-30 వ్యాపారసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 వెలుగుబాట 7-30 చిత్రసీమ 7-45 పుస్తక సమీక్ష 7-55 విశ్రామ సంగీతం 8-15 ఈ మాసపుపాట: 8-20 నగరవాణి నగరంలో ఈ వారం 8-30 చిత్రసీమ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీనుండి రిలే 9-45 బాల్గుడి జి. జయరామన్: వయొలిన్ 10-00 సంగీత కచేరి 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 హిందీలో వార్తలు 10-40 జనగణమన, ప్రసార సమాప్తి

కడప

338.3 మీ (890 కి.హెర్ట్జ్)
సా: 5-55 నుండి రా: 10-40 వరకు
శనివారములు మాత్రము

సా: 5-55 నుండి రా: 11-10 వరకు

విశాఖపట్నం

322.6 మీ (930 కి.హెర్ట్జ్)
సా: 5-55 నుండి రా: 10-40 వరకు

హైదరాబాద్-బి

288 మీ (1060 కి.హెర్ట్జ్)
మ: 2-00 చిత్రపటాలు 2-10 ఉర్దూలో వార్తలు 2-20 మగం సంగీత 2-30 బిర్జూ లేలేదే 3-00 ప్రసార సమాప్తి.

సా: 7-30 సర్వం హిందీలో కడదల కార్యక్రమము 8-30 శ్రీ. ఎమ్. డామింగో 9-00 చిత్రపటాలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-00 జనగణమన, ప్రసార సమాప్తి.

యువవాణి

357.1 మీ (840 కి.హెర్ట్జ్)
ఉ: 6-00 వందేమాతరం శుభోదయం ప్రసారనిశేషాలు 6-10 భక్తి రంజని, 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 పొలం పనులు 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ (సీనియర్లకు) 7-30 అమరవాణి (హైదరాబాద్ నుండి రిలే) 7-45 హిందీ పాఠము 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 బొమ్మరిలు 9-15 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1-00 రంగవల్లి (హైదరాబాద్ నుండి రిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణసూచన ప్రసార సమాప్తి.

సా: 8-00 నాటిక (హైదరాబాద్ నుండి రిలే) 4-00 ప్రసారసమాప్తి.

5-55 స్థానిక ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గొల్లకలాపం వెంకటరత్నం 6-45 తెలుగులో వార్తలు 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతములు 7-45 పరస వినోదిని-సమస్యాపూరణ 8-15 జిల్లాపరయవాల మార్పులు ప్రసంగం 8-25 విశ్రామసంగీతం 8-40 డి. సీతాలక్ష్మి గాత్ర 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీనుండి రిలే 10-00 సంగీత కచేరి (హైదరాబాద్ నుండి రిలే) 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన ప్రసారసమాప్తి.

Printed by K. R. Pattabhiram B.A., for the Proprietors of the Deccan Chronicle Press 16 Sarojini Devi Road Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E. Editor: Gora Sastry.